


www.aksharamtelugudaily.com

# సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 12 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 334 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సీఎం రేవంత్ ను కలిసిన సినీ ప్రముఖులు



## తెలంగాణ గ్రూప్ 2లో సత్తా చాటిన అబ్బాయిలు..

### టాప్ ర్యాంకులన్నీ వారివే!



**హైదరాబాద్, మార్చి 11 (అక్షరం న్యూస్)**

తెలంగాణ గ్రూప్ 2 ఫలితాలను టీజీపీఎస్సీ మంగళవారం (మార్చి 11) మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులకు సంబంధించి జనరల్ ర్యాంకులను కమిషన్ ప్రకటించింది. మొత్తం 4 పేపర్లకు గ్రూప్ 2 పరీక్ష జరగగా.. ఫలితాలతోపాటు ఆన్సర్ కీలను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇక తాజా ఫలితాల్లో పురుష అభ్యర్థులు సత్తా చాటారు. ఈసారి టాప్ టెన్ ర్యాంకులన్నీ పురుషులవే కావడం విశేషం. ఏకంగా టాప్ 31వ ర్యాంకు వరకు అందరూ పురుష అభ్యర్థులే ఉన్నారు. నారు వెంకట హరవర్ధన్ (ఓసీ) అనే అభ్యర్థి 447.088 మార్కులతో టాప్ ర్యాంకు సొంతం చేసుకున్నాడు. ఆ తర్వాత వడ్లకొండ సచిన్ (ఓసీ) అనే అభ్యర్థి 444.754 మార్కులతో సెకండ్ ర్యాంకు, బీ మనోహర్ రావు (బీసీ–డీ) అనే అభ్యర్థి 439.344 మార్కులతో మూడో ర్యాంకు కైవసం చేసుకున్నారు. ఇక లక్కిరెడ్డి వినిషా రెడ్డి అనే మహిళా అభ్యర్థికి 32వ ర్యాంకు వరించింది. వినిషా రెడ్డికి 408 మార్కులు వచ్చాయి. ఇక టాప్ టెన్ అభ్యర్థుల్లో ఐదుగురు ఓసీలు, మిగతా ఐదుగురు బీసీ కేటగిరికి చెందిన అభ్యర్థులు ఉన్నారు. టాప్ 50లో ఇద్దరు ఎస్టీలు మాత్రమే ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గుడ్ న్యూస్

### వారంలోగా ఇళ్ల ప్రక్రియ పూర్తి : మంత్రి పొంగులేటి





**హైదరాబాద్, మార్చి 11 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారంలోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ పూర్తి చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మూడు, నాలుగేళ్లలోగా పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని

### దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కాలేజీలపై రెండో రోజు

## ఐటి సోదాలు



**హైదరాబాద్, మార్చి 11 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలలోనూ ఐటీ శాఖ బృందాలు శ్రీ చైతన్య కాలేజీలపై సోదాలు చేపట్టాయి. ఈ సోదాలు రెండో రోజు కూడా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ప్రస్తుతం పెద్ద ఎత్తున ఐటీ శాఖ సోదాలు చేస్తోంది. విద్యార్థుల నుంచి భారీగా నగదు తీసుకోవడం, అవే నగదును టాక్స్ చెల్లించకుండా మళ్లీ అంగీకరించుకోవడం వంటి అక్రమ లావాదేవీలను శ్రీ చైతన్య సంస్థలు నిర్వహిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. సోదాలు చేపట్టిన ఐటీ శాఖ అధికారులు ఈ వివాదంలో ఉన్న పన్ను చెల్లింపుల్ని, వ్యవహారాల్ని పూర్తిగా దర్యాప్తు

## ఆ ఏడుగురు ఎక్కడ..?

### రంగంలోకి రోబోలు..



### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం..

**హైదరాబాద్, మార్చి 11 (అక్షరం న్యూస్)**


18 రోజులు గడుస్తున్నాయి.. ఒక్కరి జాడే తెలిసింది. మిగిలిన ఏడుగురి కోసం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో అన్వేషణ కొనసాగుతోంది. కేరళకు చెందిన రెండు క్యాడవర్ డాగ్స్ ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహాల వెలికితీతలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. %బాాదీజ% టన్నెల్‌లో క్యాడవర్ డాగ్స్ గుర్తించిన స్పాట్‌లో తవ్వకాలు జరుపుతున్నారు రెస్క్యూ సిబ్బంది.. గురుప్రీత్‌సింగ్ మృతదేహం లభించిన ప్రాంతంలోనే మిగిలిన వారి మృతదేహాలు కూడా ఉండవచ్చని అనుమానిస్తున్నాయి రెస్క్యూ టీమ్స్. అందుకే అదే ప్రాంతంలో జాగ్రత్తగా తవ్వకాలు కొనసాగిస్తున్నాయి. అయితే.. మంగళవారం

### భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల

## జైలు శిక్ష..

**రూ.5 లక్షల జరిమానా**

**లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు**



### కష్టపడి చదివితే

## ఉజ్వల భవిష్యత్

### మంత్రి పొన్నం ప్రభాకర్



## ప్రధాని మోదీ మారిషస్ పర్యటన..

### ఆ దేశాధ్యక్షుడికి ప్రత్యేక బహుమతులు



రెండురోజుల పర్యటన కోసం మారిషస్ చేరుకున్నారు ప్రధాని మోదీ. ఆయన మారిషస్‌కు వెళ్లడం పదేళ్ల తర్వాత ఇదే తొలిసారి. పోర్ట్ లూయిస్‌లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. అక్కడి మహిళలు సాంప్రదాయ బీహారీ భోజ్‌పురి సంగీతం 'గీత్ గవాయ్'తో ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. మారిషస్ జాతీయ దినోత్సవంలో పాల్గొనడానికి మోదీ మారిషస్‌కు చేరుకున్నారు. మారిషస్ ప్రధాని నవీన్ రాంగులామ్– మోదీని

## ఆదివాసీ పల్లెకు రాష్ట్ర గవర్నర్..

### ములుగు జిల్లాలోని కొండపర్తి గ్రామం దత్తత



**ములుగు,మార్చి 11 (అక్షరం న్యూస్)**

గవర్నర్ దత్తత గ్రామం ములుగు జిల్లాలోని కొండపర్తి గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మార్చి 11న సందర్శించనున్నారు. దత్తత అనంతరం దశ తిరిగేలా ఆ గ్రామాన్ని ఇప్పటికే అనేక విధాలుగా రూపు దిద్దుతున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు జిల్లా అధికారులు.

### కేసీఆర్ జీతం

## నిలిపివేయండి.

### కాంగ్రెస్ ఫిర్యాదు



# దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కాలేజీలపై రెండో రోజు ఐటి సోదాలు

చేస్తున్నట్లు తెలిపారు.

ఈ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి నగదు రూపంలో డబ్బులను తీసుకొని, పన్ను ఎగవేత చేస్తున్నాయని సమాచారం అందిన తరువాత ఈ సోదాలు చేపట్టాం. అలాగే, ఈ సంస్థలు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన సాఫ్ట్‌వేర్ ద్వారా లావాదేవీలు నిర్వహించడమేకాకుండా, మరో సాఫ్ట్‌వేర్ ద్వారా టాక్స్ చెల్లింపులనూ తప్పించుకుంటున్నాయని అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల కాలంలో, శ్రీ చైతన్య విద్యాసంస్థలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యంత ప్రముఖంగా ఉన్న విద్యా సంస్థలుగా అవతరించాయి.

ఈ సంస్థ విద్యార్థుల కోసం రూపొందించిన సాఫ్ట్‌వేర్ ఒకటి, విద్యార్థుల ఫీజులు, ఇతర చెల్లింపులను నిర్దేశించిన విధంగా సులభంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుంది. కానీ, ఇక్కడే కొత్త సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా విద్యార్థుల నుంచి నగదు రూపంలో డబ్బులు తీసుకోవడం, అవసరమైన విధంగా పన్నులు చెల్లించకుండా వ్యవహరించడం జరిగిందని తెలిసింది. అధికారుల ప్రకారం ఈ సంస్థ విద్యార్థుల నుంచి తీసుకున్న నగదు మొత్తం, పన్ను చెల్లించకుండా బయటికి మళ్లిస్తున్నట్లు గుర్తించారు. కొంతకాలంగా అలాంటి అక్రమ లావాదేవీలపై ఐటీ శాఖకు సమాచారం అందింది.

మరో విషయం కూడా బయట పడింది. ఐటీ శాఖ అధికారుల ప్రకారం, ఈ సంస్థ మరొక సాఫ్ట్‌వేర్ కూడా ఉపయోగించి, తమ పన్ను చెల్లింపులను మరొక విధంగా మార్చుకునే ప్రయత్నం చేసినట్లు గుర్తించారు. పన్నుల బకాయిలను సాఫ్ట్‌వేర్ ద్వారా సులభంగా దాచడానికి మార్పులు చేసేందుకు ఈ సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని అంటున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతంలో ఉన్న శ్రీ చైతన్య కాలేజ్ హెడ్ క్వార్టర్స్‌లో తనిఖీలు చేశారు. ఈ కార్యాలయాన్ని సోదాలు చేసే క్రమంలో ఐటీ అధికారులు అక్కడ మరింత సమాచారం సేకరించడానికి పెద్ద ఎత్తున రహస్య విచారణలు చేపట్టారు.

అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లను కూడా పరిశీలించటానికి ఐటీ బృందం ప్రయత్నిస్తోంది. పన్ను చెల్లింపుల సమాచారాన్ని, అక్రమ లావాదేవీలను ఛేదించడానికి పెద్ద ఎత్తున సోదాలు నిర్వహిస్తున్నాయి. గతంలో కొన్నిసార్లు ఈ విద్యాసంస్థలపై వేర్వేరు ఆరోపణలు వచ్చినప్పటికీ, ఈసారి ఐటీ శాఖ చేపట్టిన సోదాలు మరింత ఉత్కంఠగా మారాయి. గతంలో కూడా వివిధ కాలేజీలపై ఐటీ శాఖ, పన్ను శాఖ క్రమంగా విచారణలు చేపట్టింది.

# ఆ ఏడుగురు ఎక్కడ..?

టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో రోబోలు కూడా భాగస్వామ్యం కానున్నాయి..

హైదరాబాద్‌కు చెందిన అన్వీ రోబోటిక్ బృందం ఒక రోబోతో టన్నెల్ లోపలికి వెళ్లింది. టన్నెల్‌లో రోబోను ఎలా ఉపయోగించాలన్న అంశంపై డెమో నిర్వహించనుంది. డెమో తర్వాత రెస్క్యూ ఆపరేషన్స్‌లోకి మరో రెండు రోబోలను రంగంలోకి దింపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్, హైదరాబాద్ అన్వీ రోబోటిక్ టీమ్‌తో ఈ ఆపరేషన్ కొనసాగనుంది.. ఇప్పటికే క్యాడవర్ డాగ్స్ గుర్తించిన 2వ స్పాట్‌లో ఏడుగురి ఆచూకీ కోసం తవ్వకాలు జరుపుతున్నామని.. ప్రస్తుతం షిఫ్ట్‌ల వారీగా 11 ఏజెన్సీల సిబ్బంది రెస్క్యూ టీమ్స్ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇవాళ.. హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ రోబోటిక్స్ కంపెనీ బృందంతోపాటు.. 110 మంది రెస్క్యూ సిబ్బంది కూడా టన్నెల్ లోకి వెళ్లారు.. అక్కడ పరిస్థితులను బట్టి తవ్వకాలు జరుపుతున్నారు.

కాగా.. ఎస్ఎల్‌బీసీ సొరంగం లోపల నీరు, బురదతో సహా పరిస్థితులు సవాలుగా మారడంతో, రెస్క్యూ సిబ్బందికి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండటానికి తెలంగాణ ప్రభుత్వం రోబోలను మోహరించాలని నిర్ణయించింది .హైదరాబాద్‌కు చెందిన ఈ ప్రైవేట్ కంపెనీ రోబో నిపుణుల సేవలను ఉపయోగించి ఈ ఆపరేషన్ చేపట్టడానికి ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్చి 8న తెలిపారు.

మరోవైపు దేశం నలుమూల నుంచి వచ్చిన నిపుణుల సలహాలు, సూచనలు తీసుకొని.. అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితం దక్కడం లేదు. టన్నెల్ లోపలికి వెళ్లే పరిస్థితులు అనుకూలంగా లేవు. దీంతో రోబోలను వినియోగిస్తున్నారు.. రాళ్లు, మట్టి, నీళ్లలో టీబీఎం శకలాలు కూరుకుపోవడంతో రెస్క్యూ సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా రోబోలను తీసుకొచ్చారు..

మరోవైపు టన్నెల్‌లో మినీ జేసీబీలతో శిథిలాలు తొలగిస్తున్నారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాగా.. టన్నెల్ ఎండ్ పాయింట్ సమీపంలో %టీబీ% మిషన్ ముందు భాగం పూర్తిగా బురదలో కూరుకుపోయింది. అలానే %టీబీ% మిషన్ వెనుకభాగం శకలాల తొలగింపు వేగంగా సాగుతుండగా.. రెండు మినీ ప్రొక్లెయిన్స్ ఉపయోగించి రెస్క్యూ టీం శకలాలు తొలగిస్తున్నారు. జీరో పాయింట్ వద్ద చివరి 50 మీటర్లు సంక్లిష్టంగా ఉందని సిబ్బంది చెబుతున్నారు. ఇందుకోసమే రోబోలను వినియోగిస్తున్నారు.

## భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష..

లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బిల్లును లోక్‌సభలో కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టారు. అక్రమచొరబాటుదారులకు కఠిన శిక్షలు విధించేలా చట్టం రూపొందించింది ప్రభుత్వం. భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష.. రూ.5 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. అక్రమంగా పాస్‌పోర్టులు, వీసాలు పొందితే చర్యలు తీసుకోవచ్చు. ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ అధికారులకు మరిన్నిఅధికారాలు అప్పగిస్తూ బిల్లును రూపొందించారు. తాజా బిల్లు ప్రకారం వారెంట్ లేకుండానే అరెస్ట్ చేసే అధికారం ఇమ్మిగ్రేషన్ అధికారులకు సంక్రమించనున్నాయి.

భారత్‌లో ఇప్పటికీ బ్రిటీష్ కాలం నాటి ఇమ్మిగ్రేషన్ చట్టాలనే ప్రభుత్వాలు అమలు పరుస్తూ వస్తున్నాయి. వాటిలోని లోపాలు దేశ భద్రతకు ముప్పుగా వాటిల్లుతున్నాయి. గత కొన్నాళ్లుగా దేశంలోకి అక్రమ వలసలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. జార?ండ్, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోకి బంగ్లాదేశీయులు అక్రమంగా చొరబడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కేంద్రం 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025'ను సభలో ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఆ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర కూడా వేసింది.

ఇప్పటికే ఉన్న వలసవాద చట్టాల స్థానంలో 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు, 2025'ను తీసుకొచ్చింది ప్రభుత్వం. పాస్‌పోర్ట్ (ఎంట్రీ ఇన్‌టూ ఇండియా) యాక్ట్, 1920బీ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫారినర్స్ యాక్ట్, 1939బీ ఫారినర్స్ యాక్ట్, 1946బీ ది ఇమ్మిగ్రేషన్ (క్యారియర్స్ లయబిలిటీ) యాక్ట్, 2000 వంటి చట్టాలు అమల్లో ఉన్నాయి. వీటిని స్వాతంత్ర్యానికి ముందు అమల్లోకి తెచ్చారు. ప్రపంచ యుద్ధాలు, అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వీటిని రూపొందించారు. వీటిలోని నిబంధనలు ఒకదానికి ఒకటి విరుద్ధంగా ఉన్నాయి. దీంతో చట్టపరంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే లోపాలను సవరించి ఇప్పటికే ఉన్న చట్టాల స్థానంలో ఒక సమగ్రమైన కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది.

# ఆదివాసీ పల్లెకు రాష్ట్ర గవర్నర్..

గత ఏడాది ఆగస్టు మాసంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను దత్తత తీసుకొని దశ మారేలా చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఈ నేపథ్యంలో తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయబోతున్నట్లు గవర్నర్ తెలిపారు.

కొండపర్తి గ్రామంలో మొత్తం 68 ఆదివాసి కుటుంబాలు ఉంటాయి.. ఈ గ్రామంలో సంపూర్ణంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదించారు. మహిళలు, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు 30 లక్షలతో కమ్యూనిటీ భవనాల నిర్మించారు. గవర్నర్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు, కారం పొడి మిల్లు లబ్ధిదారులకు అందించనున్నారు. 10 లక్షల రూపాయల వ్యయంతో శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు మరమ్మత్తులు చేసి, డిజిటల్ బోధన జరిగేలా ఏర్పాటు చేశారు. అంతేకాదు అంగన్వాడి కేంద్రానికి ఎనిమిది లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు.

ఆదివాసీ పోరాటాలకు స్ఫూర్తి నింపెలా గ్రామ కూడలిలో ఆరు లక్షల రూపాయల వ్యయంతో కొమరం భీం, బిర్సాముండా విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటిని మంత్రి సీతక్క తో కలిసి రాష్ట్ర గవర్నర్ ప్రారంభిస్తారు. గ్రామంలో సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. కేవలం 68 కుటుంబాలు మాత్రమే ఉన్న ఈ గ్రామంలో 90 మంది ఓటర్లు ఉన్నారు. జనాభా, ఓటర్లు తక్కువ ఉన్న ఈ గ్రామాన్ని గతంలో ఎవరూ పట్టించుకునే వారు కాదని విమర్శలు ఉన్నాయి. కొండపర్తి గిరిజనులతో బంధుత్వం ఉన్న మంత్రి సీతక్క గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారం ఉన్న లేకపోయినా తరచూ గ్రామానికి వచ్చి ఇక్కడ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారు.

అటవీశాఖ ఆంక్షలు కొండపర్తి అభివృద్ధికి ఒక గ్రహణంగా మారింది. గవర్నర్ దత్తతతో కొండపర్తిపై ఇప్పుడు ప్రత్యేక దృష్టి పడింది. అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. కొండపర్తి గ్రామాన్ని గవర్నర్ విష్ణు దేవ వర్మ సందర్శించనున్నారు.. హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉదయం 11 గంటలకు కొండపర్తి గ్రామానికి చేరుకుంటారు.. 11 గంటల నుండి 12: 30 నిమిషాల వరకు కొండపర్తిలోనే గడుపుతారు. మంత్రి సీతక్క తో కలిసి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు..

అక్కడనుండి 12:45 నిమిషాలకు మేడారం చేరుకుంటారు.. మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం 1 గంట నుండి 2 గంటల వరకు మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటారు. అక్కడే మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం తిరిగి 2 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# ఆర్ఆర్ఆర్ పనులు 2 నెలల్లో..

**రెండున్నరేళ్లలో మామునూరు విమానాశ్రయం**

**కేంద్ర మంత్రులు గడ్కరీ, రామ్మోహన్ నాయుడు ఈ మేరకు హామీలు ఇచ్చారు**

**అనర్హత భయంతోనే అసెంబ్లీకి కేసీఆర్**

**బీఆర్ఎస్ ఇక గతమే.. మరో పదేళ్లు రేవంతే సీఎం ఢిల్లీలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**

న్యూఢిల్లీ, మార్చి 11 : రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు సంబంధించిన పెండింగ్ అంశాలను పూర్తిచేసి, పనులను ప్రారంభించేలా చూస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు నితిని గడ్కరీ, రామ్మోహన్ నాయుడులను వేర్వేరుగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. ఆయా పనులను వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ..భేటీల వివరాలను వెల్లడించారు. ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించేలా చూడాలని గడ్కరీని కోరినట్లు వివరించారు. "ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి గత ఏడాది డిసెంబరు 27న రూ.7,100 కోట్లతో ఐదు ప్యాకేజీలుగా టెండర్లను పిలిచారు. అటవీ అనుమతులను వేగవంతం చేయాలని, ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని గడ్కరీని కోరాం. చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి మీదుగా నిర్మిస్తున్న దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాలని విన్నవించాం" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్

"హైదరాబాద్-శ్రీశైలం 187 కిలోమీటర్ల రహదారిలో అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా 62 కిలోమీటర్ల ఎలివేటెడెట్ కారిడార్ నిర్మించాలి. అటవీ ప్రాంతం కావడంతో అనుమతుల్లేక ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు. ఈ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలివేటెడ్ కారిడార్ సౌకర్యవంతంగా ఉంటుంది" అని గడ్కరీని కోమటిరెడ్డి కోరారు. ఎలివేటెడ్ కారిడార్‌తోపాటు.. సోమశిల కేబుల్ బ్రిడ్జికి టెండర్లను ఆహ్వానించేందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. "పర్వతమాల కింద తెలంగాణకు ఎటువంటి ప్రాజెక్టులు లేవు. ఈ నేపథ్యంలో.. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రెండు కిలోమీటర్లు, భువనగిరి కోటకు కిలోమీటరు, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండకు రెండు కిలోమీటర్లు, నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా నాగార్జునకొండను కలుపుతూ ఐదు కిలోమీటర్లు, మంథనిలోని రామగిరి కోటకు రెండు కిలోమీటర్ల రోప్‌వే ప్రాజెక్టులను మంజూరు చేయాలి" అంటూ కేంద్ర మంత్రికి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ్-సేతుబంధు పథకం కింద రూ.887.45 కోట్ల విలువైన 12 రహదారి పనులను మంజూరు చేయాలని, దీనిపై గత ఏడాది జూన్ 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ రాశారని కోమట్‌రెడ్డి గుర్తుచేశారు. అవి పెండింగ్‌లోనే ఉన్నాయని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో సేతుబంధన్ పథకం కింద ప్రతిపాదిత 12 ప్రాజెక్టులు మంజూరు చేయాలని గడ్కరీని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన జాతీయ రహదారి ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ విపరీతంగా ఉందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దానిని ఆరులేన్లుగా విస్తరించాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి గడ్కరీ స్పందిస్తూ.. రెండు ప్యాకేజీలుగా మచిలీపట్నం వరకు ఈ రహదారిని విస్తరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం మంజూరు చేయడంపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ కోసం రూ.205 కోట్లను మంజూరు చేశామని వివరించారు. 15 రోజుల్లో భూసేకరణ పూర్తవుతుందని చెప్పారు. రెండున్నరేళ్లలో విమానాశ్రయాన్ని పూర్తిచేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని వెంకటరెడ్డి తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గుడ్ న్యూస్

ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు తాము వడ్డీలు కట్టడానికే సరిపోతుందని ఆయన విమర్శించారు. వడ్డీ కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి. ఓర్వలేకనే తమపై విమర్శలు చేస్తున్నారని పొంగులేటి ఆరోపించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారం రోజుల్లో పనులు మొదలు పెడతామని తెలిపారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియ అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందులో భాగంగా మళ్లీ విడతలో అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించింది. వాటిని వేర్వేరుగానే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నారాయణపేట జిల్లాలోని అప్పకపల్లెలో ఇందిరమ్మ ఇళ్లకు ఫిబ్రవరి 21న సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల నుంచి ఇప్పటికే అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం వారిలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. తొలి విడతలో 72,045 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సబ్సిడీతో కూడిన ఆర్థిక సాయం అందించనున్నారు.

## ప్రధాని మోదీ మారిషస్ పర్యటన..



ఆహ్వానించారు. ప్రవాస భారతీయులను మోదీ కలుసుకున్నారు.

మంగళవారం మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ గోకుల్‌తో సమావేశమయ్యారు మోదీ.. ఆయనకు పలు బహుమతులను ఇచ్చారు. మొదటిగా మారిషస్ అధ్యక్షుడికి మహాకుంభ్ నుంచి తీసుకొచ్చిన పవిత్ర గంగాజలాన్ని అందించారు. దీంతో పాటు పలు బహుమతులను కూడా అందజేశారు. అంతకముందు మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గోలంతో కలిసి సర్‌సీవూసాగర్ రామ్‌గులం బొటానికల్ గార్డెన్‌లో ఒక మొక్కను నాటారు ప్రధాని మోదీ. అలాగే బీహారీ సూపర్ ఫుడ్- 'మఖనా'ను కూడా మారిషస్ అధ్యక్షుడికి బహుమతిగా ఇచ్చారు మోదీ. అనంతరం మారిషస్ దేశాధ్యక్షుడు ఇచ్చిన ప్రత్యేక విందులో మోదీ పాల్గొన్నారు.

మారిషస్ అధ్యక్షుడి భార్యకు బనారస్ శారీ బహుమతి..

దేశంలో ప్రసిద్ధి గాంచిన, వారణాసిలో పుట్టిన బనారస్ చీరను మారిషస్ ఫస్ట్ లేడీ బృందాకు బహుమతిగా ఇచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. బనారస్ చీరలు భారత సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం. దాని చక్కటి పట్టు, సంక్లిష్టమైన బ్రోకేడ్‌లు, విలాసవంతమైన జరీ బోర్డర్ ప్రసిద్ధి గాంచాయి. ఈ అద్భుతమైన రాయల్ బ్లూ షేడ్‌లోని బనారస్ చీరను గుజరాత్‌లో దొరికే సడేలి పెట్టెలో పెట్టి బహుమతిగా ఇచ్చారు ప్రధాని మోదీ. సడేలి పెట్టెలు విలువైన చీరలు, నగలు లేదా స్మారక చిహ్నాలను పెట్టుకునేందుకు ఉపయోగిస్తుంటారు

## సీఎం రేవంత్ ను కలిసిన సినీ ప్రముఖులు

**హైదరాబాద్, మార్చి 11 (అక్షరం న్యూస్)**

తెలంగాణ సీఎం రేవంత్ ను ఈరోజు సినీ ప్రముఖులు కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. గద్దర్ తెలంగాణ చలనచిత్ర పురస్కారాల విధివిధానాలను ముఖ్యమంత్రి ఆమోదించిన నేపథ్యంలో దిల్ రాజు కలిశారు.మరోవైపు సినీనటులు మంచు మోహన్ బాబు, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ ను కలిశారు. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

సిద్దిపేట : కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లాలోనిహుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్ఫినేటివ్ విద్యా ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న కంప్యూటర్ ల్యాబ్ అండ్ సైన్స్ ల్యాబ్ అండ్ రోబోటిక్ ల్యాబ్ లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డీపీవో దేవకి, ఆర్డీవో రామ్మూర్తి, ఎంఈవో పద్మయ్య, ఇన్ఫినెటివ్ విద్యా ఫౌండేషన్ కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.స్కూల్ లో డ్రింకింగ్ వాటర్, అదనంగా రెండు తరగతి గదులు, స్పోర్ట్స్ మెటీరియల్ అవసరముందని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో ప్రైవేట్ స్కూల్ బస్సులు బంద్ చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా గ్రామాల్లో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలు ఉపయోగించుకోవాలన్నారు. చదువుపై ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో అవగాహన కల్పించాలన్నారు.

## కేసీఆర్ జీతం నిలిపివేయండి.

**హైదరాబాద్, మార్చి 11 (అక్షరం న్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అసెంబ్లీ సెక్రటరీకి హస్తం నేతలు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ సీఎంకు వేతనం నిలిపివేయాలంటూ కాంగ్రెస్ లీడర్లు కోరారు. అలాగే ఇన్ని రోజులు కేసీఆర్‌కు ఇచ్చిన జీతాన్ని కూడా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.గత 14 నెలల నుంచి ఆయనకు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని.. అందువల్ల ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని హస్తం నేతలు లేఖలో కోరారు. ప్రజల సొమ్మును కేసీఆర్ జీతంగా వాడుకుంటున్న నేపథ్యంలో వేతనాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూ.. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయనను కించపరిచే అవకాశం ఉందని, హేళన చేసే ఛాన్స్ ఉంది కాబట్టే ఆయన అసెంబ్లీకి రావడం లేదని చెప్పుకొస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ర్యాగింగ్ చేస్తారనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నేతలు పదే పదే అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేస్తున్నారనేది బీఆర్ఎస్ నేతల మాట.

దీనిపై హస్తం నేతలు మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా ఆయనను ర్యాగింగ్ చేసే అవకాశం లేదని.. ప్రతిపక్ష నేతగా, పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిగా ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం, మర్యాద ఇస్తామని తెలిపారు. అలాగే కేసీఆర్ ఇచ్చే సూచనలు, సలహాలు తీసుకుంటామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కొద్దిసేపటి క్రితమే స్పీకర్‌కు కాంగ్రెస్ నేతలు వినతిపత్రం ఇచ్చారు. దీన్ని పరిశీలించాల్సిందిగా అసెంబ్లీ సెక్రటరీకి రికమెండ్ చేస్తూ స్పీకర్‌కు లేఖను పంపించారు.

# ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ హామీల అమలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**ఖమ్మం జిల్లాలో ఒక ఎకరం కూడా ఎండి పోవద్దు.**
**రాబోయే వారం రోజులలో రైతు భరోసా,**
**సన్న వడ్ల బోనస్ నిధులు జమ.**
**11 కోట్లతో అమ్మగూడెం లింకు రోడ్ల నిర్మాణానికి చర్యలు.**
**నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి..**











**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (అక్షరంన్యూస్)**

నేలకొండపల్లి:రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.మంత్రి మండలంలోని అనాసాగర్ లో ఎం.జి.ఎం.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 18.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, నాచేపల్లిలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అమ్మగూడెం 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రాజేశ్వరపురంలో 30 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలను, చెరువు మాదారం రాజారాం పేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహకార సంఘం పెట్రోల్ బంకును, చెరువు మాధారంలో ఎం.జి.ఎన్. ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.సదాశివాపురం ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లకు, చెరువు మధారంలో ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల నిర్మాణం జరిగిన వెంటనే వివరాలను ఎం.బి. రికార్డులను నమోదు చేసి వివరాలను అప్ డేట్ చేయాలని, నిర్మాణం జరిగిన వాటికి బిల్లుల చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. పంటలకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా నీటి పారుదల శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లాలో ఎక్కడా ఒక ఎకరం ఎండిపోవద్దని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందేలా చూడాలని మంత్రి అన్నారు. సదా శివపురం గ్రామానికి గతంలో ఉపాధి హామీ పథకం క్రింద సిసి రోడ్లు, డ్రైయిన్లు ఇచ్చామని, ప్రస్తుతం మరో 20 లక్షల రూపాయలు మంజూరు చేసామని, బాలసముద్రం కాల్వ రోడ్డు పనులు పది రోజులలో మొదలవుతాయని, ఎస్సీ కమ్యూనిటీ కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. గతంలో వైఎస్సార్ హాయంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను కట్టుకున్నామని, మొదటి విడత అసలు ఇల్లు లేని వారు కట్టుకోవాలని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని, ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు.రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి విడత 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నిరంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతోందని అన్నారు.నాచేపల్లి గ్రామంలో 30 లక్షలతో మంజూరు చేసుకున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని అన్నారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు. చెరువు మాధారంలో 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే వారం రోజులలో రైతు భరోసా, బోనస్ నిధులు విడుదల చేస్తామని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం వంటి పథకాలను మహిళల కోసం అమలు చేస్తున్నామని అన్నారు.అమ్మగూడెం గ్రామంలో రాబోయే వర్షా కాలం లోపు పెండింగ్ రోడ్డు పనులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామం నుంచి 4 లింక్ రోడ్లను సుమారు 11 కోట్లతో మంజూరు చేసి టెండర్లు పిలిచామని, ఈ వేసవి కాలంలోనే ఆ రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. గ్రామ సభలో ప్రజలు కోరుకున్న లింక్ రోడ్లను మంజూరు చేసుకున్నామని, మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారంలో ఈ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.చెన్నారం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నాబార్డు నిధులు 21.75 లక్షలతో నిర్మించిన గోదాంను మంత్రి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, 300 టన్నుల కేపాసిటి గోదాంను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, వానాకాలం పంటకు 1350 కోట్ల రూపాయల బోనస్ రైతులకు అందించామని, పెండింగ్ లో ఉన్న బోనస్ నిధులను వారం రోజులలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. యాసంగిలో పండించే సన్న వడ్లకు కూడా ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.మార్చి నెలాఖరు లోపు సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా నిధులు జమ చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు.రాజేశ్వరపురంలో సంవత్సరంలోగా 50 లక్షలను సీసీ రోడ్ల కోసం ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారు.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మహిళలు డబ్బు అనే భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను విస్తరించుకోవాలి..**
**అనుకొని అతిధి గా గ్రామ మహిళ సమైఖ్య సమావేశానికి కలెక్టర్ హాజరు..**
**హర్షం వ్యక్తం చేసిన గ్రూపు సభ్యులు**
**కెజి. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (అక్షరంన్యూస్)**

అధునిక ప్రపంచంలో పోటీతత్వం పెంచుకుంటూ మహిళల జీవితాలలో స్పష్టమైన మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు.మంగళవారం కలెక్టర్, వైరా మండలం పర్యటనలో వుండగా, కేజీ. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశం జరుగుతుందని తెలుసుకున్న కలెక్టర్ అనుకొని అతిధిగా సమావేశానికి హాజరయ్యారు. 23 మంది సంఘ సభ్యులున్న చిన్న సమావేశానికి కలెక్టర్ రావడంతో సమాఖ్య సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామం పరిస్థితి, అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ కార్యదర్శి, అధికారుల పనితీరు, పర్యవేక్షణ, అంగన్వాడి కేంద్రం, త్రాగునీరు సరఫరా తదితర వివిధ అంశాలపై మహిళలతో వారి మధ్య కూర్చొని కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదని, ఉన్న డబ్బును సరైన మార్గంలో ఉపయోగించుకొని మరింత అర్థికంగా ఎదగడం ముఖ్యమని తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే అన్ని రంగాలలో అభివద్ధికి బాటలు పడుతాయని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు పురోగతి సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, డబ్బు పై భయం పోవాలని, రకాల సందేహాలు, సమస్యలు ఉంటాయని వాటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే భావన ఉండవద్దని, చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక సందర్భాలు మన ముందు సాక్ష్యంగా ఉన్నాయని గుర్తు చేశారు.మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలతో తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు మాల్స్ కు దీటుగా ఖమ్మం నగరంలో వైరా రోడ్ నందు ఖమ్మం మహిళా మార్ట్ ను ఆకర్షణీయంగా, అధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మహిళ సహాయక సంఘాలు, చిరు వ్యాపారులకు తోడుగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్రాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే సూచనలు, అనుభవాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుమని అన్నారు. మహిళలు వ్యాపార నిర్వహణ లో పంచసూత్రాలను పాటిస్తూ ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీకు, మేము ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటూ, కావల్సిన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన జీవధాన్ ఆసు పత్రి స్త్రీ వైద్య నిపుణురాలు: డాక్టర్ లిల్లీస్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 11/అక్షరం న్యూస్:**

అంతర్జాతీయ మహిళా ది నోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవా రం ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ హిళా దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వ హించారు కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ.లక్ష్మీ నారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా స్థానిక జీవదాన్ ఆస్పత్రి స్త్రీ వైద్య నిపుణురాలు డా లిల్లీస్ పాల్గొన్నారుఈ సందర్భంగా డా లిల్లీస్ మాట్లాడుతూ ఆడ పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని విద్యా ర్థినిలకు ఆరోగ్యం పట్ల పలు సూచనలు చే శారు స్త్రీలకువచ్చే వివిధరకాలక్యాన్సర్ వ్యాధుల గురించి పిపిటి ద్వారా అవగాహ న కల్పించారుముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల ని దానికి వ్యాక్సిన్ తీసుకోవాలనిఅన్నారు అమ్మాయిలు సకాలంలో ఆహారం తీసుకో వడం వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కా పాడుకుంటూ చదువులోరాణించాలని సూ చించారు అనంతరంకళాశాల ప్రిన్సిపల్ ఈ లక్ష్మీ నారాయణమాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించిఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలనిఅన్నారు కళాశాల మ హిళా సాధికారత విభాగం సమన్వయకర్త జిరాణి మాట్లాడుతూతమ విభాగం ఆడపి ల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి సమస్య లుఎదురైతేవారికిఅండగానిలిచిపరిష్కరించడంజరుగుతుందని అన్నారు కార్యక్రమం లో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన స్త్రీ సాధికారతను తెలిపే నృత్యగీతం అందరి నీ ఆకట్టుకుంది అనంతరంకళాశాల మహి ళా సిబ్బందికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపల్ డా ఎం చంద్రకాంత్ ఐక్యూఏసి సమన్వయకర్త డా శంకరయ్య టిఎస్ కేసి కోర్డినేటర్ జె శివ కుమార్ అధ్యాపకులు డాఅరుణ్ కుమార్ డా నాగానిక వసంతలక్ష్మి డా గోదావరి స్వ ప్న బాలికల వసతిగృహం వార్డెన్ స్వప్న సారిక డా.గంగారెడ్డి కృష్ణ ప్రసాద్ చంద్రకాం త్ శశిధర్ సంతోష్ కిరణ్ కుమార్ సురేష్ రె డ్డి మోఇన్ దశరత్ మొహమ్ముద్ రాజు వి ద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మార్చి 11:**

హైదరాబాదులో ఆర్.బి.ఐ అరణ్య భవన్ లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాతను మంగళవారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న మండల ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు సన్మానించిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివకుమార్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ళ ఉపేందర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి సోమేశ్వర్, పూర్వ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జి వీర వజ్రయ్య, మండల పట్టణ కమిటీ కార్యదర్శి పడకంటి రవి తదితరులు ఉన్నారు

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ మార్చ్ 11/ అక్షరంన్యూస్:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో నిరసనదీక్షకార్యక్రమాన్నీ చేపట్టారు ఈ సం దర్భంగా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకు డు కంతి పద్మారావు మాట్లాడుతూ ఎస్సీ రి జర్వేషన్ల వర్గీకరణవిషయంలో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ రిజ ర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు ఎ లాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాద ని అలాగే గ్రూప్1 గ్రూప్ 2 గ్రూప్3పరీక్ష ఫ లితాలను నిలిపి వేయాలని డిమాండ్ చే శారు ఒకవైపు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం తెస్తామని ప్రకటిస్తూనే మరోవైపు చ ట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు వి డుదల చేయడం అంటే మాదిగలకుద్రోహం చేయడమే అని స్పష్టం చేశారు ఆయనతో పాటు మాదిగ మహిళా విభాగం నాయకు రాలు సట్టిగారి లక్ష్మి మాదిగ జిల్లా సీనియ ర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి మాదిగ నాగిరెడ్డి పేట మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ రంగరి సాయిలు మాదిగ కన్నారంఅల్లూరి మాదిగశివరాజుబాగయ్య తదితరులు పాల్గొన్నారు

## మడక. నుండి పెగడపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 11(అక్షరం న్యూస్)**

మడక నుండి ఓదెల మీదుగా పెగడపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయమ్మరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓదెల రైల్వే స్టేషన్ నుండి శ్రీ మల్లికార్జున ఆలయం మీదుగా పెగడపల్లి వరకు రోడ్డు నిర్మాణం త్వరగ తిన పూర్తిచేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని త్వరలోనే రోడ్డు నిర్మాణం చేసి ప్రజలకు ఆలయ భక్తులకు అంకితం చేస్తామని అన్నారు అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం కూడా తమ వంతు తప్పకుండా కృషి చేస్తానని ఆలయం రూపురేఖలే మార్చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బోడ కుంటి చిన్నస్వామి. గోపు నారాయణరెడ్డి చింతం కుమారస్వామి బోడకుంట శంకర్ నాయకులు చీకట్ల మొండయ్య గడిగొప్పుల సంతోష్ ..నాగపురి రవి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**కుటుంబ అభివృద్ధికి పునాది లాగా సొంతిల్లు పని చేస్తుంది..**
**4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల.**
**రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..**
**వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా/ మార్చి 11 (అక్షరంన్యూస్)**

ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, వైరా మండలం పుణ్యపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులైన దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి 10 సంవత్సరాలు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు.ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు అదనపు ఇండ్లు మంజూరు సైతం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదలకు 4 విడతల్లో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో సొంత ఇండ్లు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని జనవరి 26న రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పుణ్యపురం గ్రామంలో 5 కోట్ల 50 లక్షల రూపాయల ఖర్చుతో 108 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసుకొని, నేడు నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించామని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని మంత్రి తెలిపారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 21 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. మార్చి చివరి నాటికి రైతులందరికీ తప్పనిసరిగా రైతు భరోసా నిధులు అందుతాయని మంత్రి తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని మంత్రి గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల మతాలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ధరణి రద్దు చేసి భూ భారతి చట్టం తీసుకొని వచ్చామని, 11 వేల 600 కోట్లతో 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణం చేపడుతున్నామని, మన వైరా నియోజకవర్గంలో కూడా 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో పిల్లల కోసం పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల శ్రేయస్సు కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు స్థానికంగా ఇసుక తెచ్చుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పెట్టుబడి పెట్టలేని వారికి మహిళ సంఘాల ద్వారా సాధారణ వడ్డీకి లక్ష రూపాయల రుణం ఇప్పించేందుకు కలెక్టర్ తీసుకున్న చర్యలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇండ్ల గురించి మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కేవలం ఒక ఇంటిగా కాకుండా కుటుంబం ఆశలు దీనిపై ఉంటాయని గుర్తుంచుకొని పని చేయాలని మంత్రి ఆదేశించారని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే కుటుంబ అభివృద్ధికి పునాదిలా పని చేస్తుందని, పిల్లల చదువు, మహిళల ఆర్థిక స్థిరత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు.మన సొంత ఇండ్లు నిర్మించుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటామో, అంతే జాగ్రత్తగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. గత 2 నెలల నుంచి లబ్దిదారులకు, మేస్త్రీలకు పలు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శిక్షణ కార్యక్రమాలు అందించామని, ప్రభుత్వం అందించిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ నాణ్యమైన ఇండ్లను నిర్మించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో మనకు ఇచ్చిన లక్ష్యం మేరకు 3 వేల ఇండ్ల మార్కింగ్ పూర్తి చేశామని, ప్రతి లబ్దిదారుడు , మేస్త్రీతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వాడుకుంటూ సొంతింటి కలను నిజం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో లివైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూలి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు సొంత ఇల్లు అందిస్తున్నామని అన్నారు. ప్రజలు ఇచ్చిన శక్తితో సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు వైరా మండలంలో ఈశాన్యం వైపు ఉన్న పుణ్యపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకున్నామని తెలిపారు. పుణ్యపురం గ్రామంలో దాదాపు 108 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. కోటి 70 లక్షల రూపాయలతో సిరిపురం నుంచి పుణ్యవరం వరకు రోడ్డు మంజూరు చేసామని, అదేవిధంగా గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతు భరోసా క్రింద గ్రామంలో 511 మంది రైతులకు అధికారులు 66 లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు అందించామని అన్నారు. మన గ్రామంలో 149 మంది రైతులకు కోటి 34 లక్షల వరకు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు పుణ్యపురం గ్రామస్తులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌసింగ్ పిడి బి. శ్రీనివాసరావు,జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వైరా మండల తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 11 / అక్షరం న్యూస్ :**
విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో రూ.81 లక్షల పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మించిన 6 తరగతి గదులు, రూ.1.43 లక్షల ఏడబ్ల్యూపీ నిధుల ద్వారా నిర్మించిన 11 నూతన తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అదనపు తరగతి గదులను నిర్మించుకోవడం సంతోషంగా ఉందని వివరించారు. స్థానికంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడి మల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్ లు, వార్డు మెంబర్ లు అధికారులు పాల్గొన్నారు.


## రామచందర్ రావును పరామర్శించారు ఎమ్మెల్సీ కే.కవిత



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 11 / అక్షరం న్యూస్ :**
బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడే వారి కోసం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మణికొండకు విచ్చేసే సందర్భంగా భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో నాయకులందరూ ఏకీకృత్తమై ల్యాంకో హిల్స్ విద్యుత్ శక్తి ఆఫీసు వద్ద ఆమెను సాధరంగా, సగౌరవంగా స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 13 కు వెళ్ళి శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు గట్టు రామచందర్ రావును వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ పార్టీ ప్రతి నాయకుడు ప్రజా సంక్షేమం గురించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని వివరించారు. మణికొండలో మరి ప్రత్యేకించి గుడ్ మార్నింగ్ నినాదంతో ప్రతి రోజూ ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల భాగోగులను తెలుసుకుంటూ ప్రాజభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే విధంగా ప్రజలతో మమేకమై ఏ ఎన్నికలు జరిగినా గులాబీ జెండా రెపరెపలాడిస్తారని ఆశీస్తూ తన మనోభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, ఉపేందర్నాధ్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, కీర్తిలత గౌడ్, విజయ లక్ష్మి, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, కృష్ణ రాజీ, సుమనళిని, భానుచందర్, కందాడ ప్రవీణ్, బుద్దోల్ బాబు, మహేందర్, కృపాకర్, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్ చారి, శేఖర్, శివ, యుసేన్, తిరుపతి, మోనిష్, ప్రశాంత్, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, మధు చందన, బిందు, అనూష, అన్షు, సంధ్య, అన్నపూర్ణ, సాగర్, హరి, ప్రసాద్, రాధిక, ప్రియా, జ్యోతిలు పాల్గొన్నారు.

## పేదల అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టాలి...

**ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తా-ఎమ్మెల్యే కూనంనేని..**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / మార్చ్ 11/ అక్షరం న్యూస్ – : ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్టును ప్రవేశపెడుతుందని ఆశిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ప్రవేశపెడుతున్న సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు వుమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు కొత్తగూడెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపులపై ఇప్పటికే పలుమార్లు లేఖలు అందించామని తెలిపారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు, సింగరేణి భూగర్భగనులు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టులకు ప్రోత్సహాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తన స్పష్టమైన అభిప్రాయాన్ని సమావేశాల్లో ప్రస్తావిస్తానని కునంనేని తెలిపారు.

## మారుమూల పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

**పేదల సాగులో ఉన్న అటవీ, రెవిన్యూ భూములపై హక్కు కోసం పోరాడదాం**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా.**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం (లక్మీదేవిపల్లి ) మార్చ్ 11/ అక్షరం న్యూస్ –**
: కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వస్వసించిన ప్రజల నమ్మకానికి అనుగుణంగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతర కృషి చేస్తున్నారని, అయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల స్థాయి కౌన్సిల్ సమావేశం మైలారం గ్రామంలో మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మండల పరిధిలో పేదల సాగులో వున్నా పోడు భూములు, అంబసత్రం భూములు, రెవిన్యూ భూములపై హక్కులు కల్పించాలని అనాదిగా సిపిఐ పోరాడుతోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెదలను భూముల నుంచి దూరం కానివ్వబోమన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలు, సదుపాయాలకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుంది కమ్యూనిస్టు పార్టీనేనని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ వందేళు పూర్తిచేసుకున్న సందర్బంగా ఉత్సావాలు ఘనంగా నిర్వహించాలని, గ్రామా గ్రామాన ఎర్రజెండా ఎగురవేసి త్యాగధనులు స్మరించుకోవాలన్నారు. రైతులు పండించిన మిర్చి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వి పూర్ణదందర్ రావు, నాయకులు కంటెం సత్యనారాయణ, గుత్తుల సత్యనారాయణ, దారా శ్రీనివాసరావు, కుంజా రాంబాబు, కారం జనార్ధన్, శాపావత్ రవి, లగడపాటి రమేష్, ఈ రామారావు, మిర్యాల రాము, దేవరగట్ల రాంబాబు, వెంకట నర్సయ్య, గ్రాబ్రియేలు, రామ్ ప్రసాద్, జలీల్ పాషా, కోడి లింగయ్య, జర్పుల ఉపేందర్, బానోత్ నెహ్రూ, పరుపర్తి రాజు, జోగా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ "ఖమ్మం" మంత్రి "తుమ్మల"యజ్ఞం..

**తుమ్మల సంకల్పం దిశగా అడుగులు ..**
**ఖమ్మం నగరపాలకానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ**
**రూ.249 కోట్లతో అండర్ డ్రైనేజ్ కి శ్రీకారం ..**
**దశాబ్దాల సమస్యలకు పరిష్కారం ..**
**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణం..**
**ఆకర్షణీయంగా రూపాంతరం చెందనున్న ఖమ్మం నగరం..**
**మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (అక్షరంన్యూస్)**

స్వచ్ఛ ఖమ్మం యజ్ఞం దిశగా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. ఆకర్షణీయమైన , మురుగునీరు దుర్వాసన దోమల బెడద తదితర సమస్యలకు చెక్ పెట్టేలా ఖమ్మం నగరపాలక సంస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఖమ్మం నగరంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆలోచన తడువుగా అమలకు పూనుకున్నారు. తన సంకల్పానికి కేంద్రం అమృత్ పథకం కింద నిధులు మంజూరు చేసింది. ప్రజలకు మురుగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలకుపూనుకున్నారు. ఖమ్మం నగర రూపురేఖలు మారేలా అపార అనుభవం ముందుచూపు కలిగిన మంత్రి తుమ్మల సమస్యలు లేని సుందర ఖమ్మం కోసం ప్రణాళికలు చేశారు. మహా అద్భుత ఘట్టానికి ఖమ్మం నగరపాలకంలో సాయంత్రం ఐదు గంటలకు శంకుస్థాపన కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించారు.ఖమ్మం గుమ్మం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా..
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుదిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకం లో బాగంగా 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ (ఊర చెరువు నుండి దంసలాపురం చెరువు వరకు), డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేశారు. ఈ మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్ లైన్ లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలించుట, దంశలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం మరియు పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. అలాగే రూ.1200 కోట్లతో ఖమ్మం నగర సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం మరియు 250 కోట్లతో వరద నీటి నివారణ డ్రైన్ లు డిపిఆర్లను ప్రభుత్వానికి అందించినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ఖమ్మం నగరపాలకంలో 17 డివిజన్లకు లబ్ధి చేకూరనుంది.

వరదలు....మురుగునీటికి చెక్....







ఖమ్మం నగరంలో నగరంలో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని భయం భయంగా గడిపారు. ప్రజల కష్టాలను చూసిన మంత్రి తుమ్మల శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు చేశారు. వరద నీటిని , మురుగు నీటిని రోడ్లపై పారకుండా నగరానికి వరద మంపు, మురుగునీరు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో వరద నీటికి చెక్క పెట్టవచ్చని ఆలోచించి ఈ నిర్ణయానికి పూనుకున్నారు.

దశాబ్దల సమస్యకు శాశ్వత పరిష్కారం...
ఖమ్మం కార్పొరేషన్ లో చిన్నపాటి వర్షాలకు రోడ్లన్నీ వాగులు వంకలను తలపిస్తున్నాయి. ఆ వర్షాలకు మురుగు నిరంత రోడ్లపైకి చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లడం, దోమల వ్యాప్తి చెందడంతో అపరిస్కృత వాతావరణం నెలకొంది. ఖమ్మం నగరాన్ని ఆకర్షణీయంగా అద్భుతంగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఈ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రోడ్లపై దుర్వాసన లేకుండా దోమల నివారణకు ఎంతగానో ఉపయోగపడనుంది. మురుగునీటి శుద్ధి కేంద్రంతో ఆ నీరు ఉపయోగంలోకి రానుంది. దీనిని పరిశ్రమలకు వ్యవసాయానికి వాడుకునే అవకాశం ఉంటుంది. అలాగే దీని నుంచి వచ్చిన వ్యర్థాలు సైతం సేంద్రీయ ఎరువులుగా వాడుకోవచ్చు. అండర్ డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలకు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో రోగాల నుంచి కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రోడ్లపై ఎక్కడా కూడా మురుగు నీరు కనిపించదు.

## ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 11 / అక్షరం న్యూస్ : మితిమీరిన వేగంతో కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. మరో ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థులకు తీవ్ర గాయాలకు గురయ్యారు. వివరాల ప్రకారం.. గండిపేట్ మండల పరిధిలోని ఎంజీఐటీ కళాశాలలో సీఎస్ఈ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకర్ (18) హేమసాయి (19) వివేక్ (19) సృజన్ (18) కార్తీకేయ (18) హర్షలు( 19 ) స్విఫ్ట్ కారు (టీఎస్ 08 ఈజీ 4929) లో వెళ్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న శ్రీకర్ కారు తీసుకెళ్తుండగా నియోపోలిస్ రోడ్ లో కారు అదుపు తప్పి విద్యుత్ పోల్ ను ఢీకొట్టింది. దీంతో ఘటనా స్థలంలోనే శ్రీకర్ మృతి చెందాడు. వీరిలో హర్ష సాయి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. శ్రీకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.






# భారమైన సామాన్యుడి బతుకు

## తల్లడిల్లుతున్న మధ్య తరగతి కుటుంబాలు.

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి ,మార్చి 11.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

ఇప్పటికే పెట్రోల్, డీజిల్‌తో పాటు కూరగాయల ధరల పెంపు సామాన్యుల ఇళ్లలో మంట రాజేస్తుంటే, నిత్యవసర ధరలు ఆకాశం తో మాట్లాడుతున్నాయి. సామాన్య మధ్య తరగతి బతుకులు తప్పుదారి పడుతున్నాయి. జీవించడమంటే రోజూ యుద్ధం చేయడమే లాంటి పరిస్తితి. ఏ రంగం చూసినా ధరలు అదుపులో లేవు. మధ్య తరగతి మనిషి తన రాబడితొ ఖర్చు లు పొల్చుకుంటె భయపడె పరిస్తితులు, పైగా ప్రైవేట్ రంగ సంస్థలన్నీ విచ్చలవిడిగా ధరలు పెంచుకుంటూ పోతున్నాయి. కూరగాయలు, నిత్యావసర సరుకులు. ఇలా చెప్పుకుంటు పోతే ప్రభావితం కానీ రంగమంటూ ఏదీ లెదు. ప్రైవేట్ వ్యాపారాల్లో ప్రభుత్వాల జోక్యం దాదాపుగా లేనట్లే, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం గడిపే చాలామందికి ఆకాశాన్నంటుతున్న ధరలు భయాన్ని కలిగిస్తున్నాయి. ప్రైవేటు సంస్థల్లో జీతాల పెంపు అనేది అంత సులభంగా జరగదు. ముందుగా అసలు ఉద్యోగం లేక బిత్తరచూపులు చూస్తున్న యువతకు ఎక్కడో ఒక చోట ప్రైవేట్ యాజమాన్యంలో పని చేసే అవకాశం లభించినా ఆరా కోరా జీత భత్యాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్న చాలా మంది కుటుంబాల పై అధిక భారం వేయడమే. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే జీతాల్లో పెంపు, తో పాటు ఇంకా ఇతర సదుపాయాలు కల్పిస్తున్నారు. కానీ ప్రైవేటు ఉద్యోగులకు చేసేది ఏమీ లేదు. ఒక్కసారి వీరి జీవితాల్లోకి తొంగి చూస్తే వీరి జీవితం ఎంత దుర్భరంగా గడుస్తుందో అర్థం అయ్యేది. ప్రభుత్వం ప్రకటిస్తున్న ఉచిత పథకాల కావలసిన మొత్తం ఏదో ఒక రూపంలో సామాన్య ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు, అది ప్రజలకు చాలా భారమై పోయింది. పిల్లల భవిష్యత్తు కోసం కొనుక్కుని పెట్టుకున్న చిన్న చిన్న ఫ్లాట్ల పై ప్రభుత్వం కన్ను వేసి ఎల్.ఆర్.ఎస్ పేరు తో డబ్బులు గుంజడం ముమ్మాటికి దారుణమే. ఈ ఎల్.ఆర్.ఎస్ ద్వారా సామాన్య ప్రజలకు ఒరిగేది ఏంటి. ఎప్పుడో ఇల్లు కట్టుకునెప్పుడు పాత ప్రభుత్వ ధరల ప్రకారం అనుమతులు అందుబాటులో ఉంటాయనే సోళ్ళు కారణం మామూలు మధ్య తరగతి మనుషులకు ఎలాంటి సహాయ కారి గా ఉండధు. సామాన్య సగటు మనిషి కష్టాలను చెక్ పెట్టడం లో పాలకుల పాలసీ విఫలమవుతోందని చెప్పుకోవచ్చు. పార్టీ లు అధికారం లోకి రావడం కోసం జనాలను ఆకర్షించే ఉచిత పథకాలను, ప్రకటించి , వాటి ను అమలు పర్చడం కోసం కొత్త కొత్త కారణాల తో ప్రజలను నుంచి డబ్బులు గుంజే ప్రయత్నం తప్ప మరేం కాధు. అబివృద్ధి పేరుతో గ్రామాలను మున్సీ పాలిటి లు గా మార్చి పన్నులు పెంచడం తప్ప చేసింది ఏమి లేదు. అదే జనం, అదే బతుకు తీరు, అదే సంపాదన,కానీ గ్రామం నుంచి మున్సిపాలిటీ నామకరణం తో పన్నులు పెంచేస్తే, జనాలు ఎక్కడ నుంచి చెల్లిస్తారు.? అడిగే వారిని అడ్డు కోవడం, ఇబ్బందులు కు గురి చేయడం , ప్రతిపక్ష వ్యక్తి గా చిత్రీకరించడం తప్ప.గత ప్రభుత్వం తో పాటు ఈ ప్రభుత్వం కూడ చేస్తున్నది అదే. చుట్టుపక్కల జిల్లాల నుంచి బతుకు దెరువు కోసం పట్టణానికి వచ్చిన పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. హైదరాబాద్ నగరంలో నివసించాలంటే కనీసం 30 నుంచి 40 వేల రూపాయల ఆదాయం ఉంటే ఒక మామూలు జీవితం గడపడం సాధ్యం, అలాంటిది యజమాన్యాలు 15 నుంచి 20 వేల రూపాయల జీతం కంటే ఎక్కువ చెల్లించడం లేదు,ఇంటి అద్దె చెల్లించే స్థోమత లేకచిన్న చిన్న చిన్న గదుల్లో తమ పిల్లలను తీసుకొని ఏదో రకంగా జీవనం సాగిస్తున్నమంది లక్షల్లో ఉన్నారు.భార్య భర్తలు ఇద్దరు కలిసి పని చేస్తేనే జీవనం ముందుకు సాగేలా పరిస్థితులు ఏర్పడ్డాయి. కుటుంబాల్లో చిన్న చిన్న పిల్లలు ఉంటే ఆ పరిస్థితి వర్ణనాతీతం. నిరుద్యోగం తో యువత తల్లడిల్లి పోతుంది. అడపా దడపా ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికాషన్ జారీ చేస్తూ తాము ఉద్యోగాలు ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటే సరి పోధు, ప్రభుత్వం ప్రజల కష్టాలను తీర్చే పాలసీ రూపొందించాలి. ప్రైవేటు యాజమాన్యాలను అదుపులో పెట్టి కనీస వేతనం చట్టాలను కఠినంగా అమలు చేయాలి. అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ ను అలంకరిస్తే సరిపోదు.ఈ విషయం ప్రభుత్వం గమనించాలి.



## ఎట్టకేలకు ప్రారంభమైన రోడ్డు నిర్మాణం ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



**ఓదెల/ పెద్దపల్లి మార్చి10 (అక్షరం న్యూస్)**

గత కొన్ని ఏళ్లుగా నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న కొమిర నుండి ఓదెల మల్లికార్జున ఆలయం వరకు దాదాపు రెండు కిలోమీటర్ల దారి ఇన్ని రోజులకు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చలువతో రహదారి నిర్మాణ పనులు మొదలయ్యాయి స్థానిక కాంట్రాక్టర్ కొత్త రెడ్డి తిరుపతి రెడ్డి నిర్మాణం చేపడుతున్నారు ఇన్ని రోజులకు నిర్మాణం జరుగుతున్న తరణానికి రైతులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇన్ని రోజులు దారి వెంట మోటార్ వాహనాలు పోవడానికి అసౌకర్యంగా ఉండేదని అదేవిధంగా వర్షాకాలంలో దారి వెంట నడవలేక ఇబ్బంది పడేవారు అని విపరీతమైన బురద నీరు నిలవడంతో రాకపోకలకు అంతరాయం కలిగేదని పిండి బస్తాలు గాని తదితర వ్యవసాయ కార్యక్రమాలకు వెళ్లే రైతులకు గాని కూలీలకు గాని అనేక అవస్థలు ఎదుర్కొనే వారని ఇంకా మా కష్టాలన్నీ తొలగిపోయాయని రోడ్డు నిర్మాణం జరగడంతో సంతోషం వ్యక్తం చేశారు ఇన్ని రోజులకు ఈ రోడ్డు నిర్మాణం చేస్తున్నందుకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## నూతన అధ్యక్షుడుకి ఘన సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 11 (అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామంలో ఇటీవల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గోలి చంద్ర మొగిలిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడిగొప్పుల సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గోలి చంద్రమౌళి కి చాలువతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు గోలి చంద్రమౌళి మాట్లాడుతూ మీ అందరి అభిమానంతో సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు అన్నారు అదేవిధంగా నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో. మాజీ. మల్లికార్జున స్వామి ఆలయం ధర్మకర్తలు డాక్టర్ సతీష్ చింతమొగిలి ఆప్పని తిరుపతి కనకయ్య భూపతి నరేష్ గడ్డం సురేష్ పిట్టల రాకేష్ తదితరులు

## కాగిత రహిత కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం



**రామగిరి ( పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 11 అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థలో ప్రవేశపెట్టనున్న ఇ-ఆఫీస్ విధానంలో భాగంగా సంస్థలోని వివిధ గనుల, విభాగాల కార్యాలయాలలో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న క్లరికల్ ఉద్యోగులకు మంగళవారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ. క్లబ్ నందు కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం సీనియర్ ప్రోగ్రామర్ కె.శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించడమే కాకుండా, సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఇ-ఆఫీస్ విధానాన్ని రూపొందించారని, ఈ విధానం ద్వారా నోట్ ఫైళ్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక కార్యాలయం నుండి ఇంకో కార్యాలయానికి క్షణంలో పంపించడమే కాకుండా త్వరగా ఉన్నతాధికారుల ఆమోదం లభించే అవకాశం ఉంటుందని వారు అన్నారు. అంతేకాకుండా ఈ పద్దతిలో అధికారులు నిర్వహించిన అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర కార్యకలాపాలు ఆన్లైన్లో భద్రంగా పొందుపరచబడతాయని, ఈ విధానం ద్వారా కాగితాల వినియోగం చాలా వరకు తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.వి.టి.సి. మేనేజర్ సుజీత్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**..కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమం**
**...కుల గణన నిర్ణయానికి విశ్వబ్రాహ్మణుల మద్దతు**
**..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**
**..విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి**




**పెద్దపల్లి టౌన్ మార్చి11 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి అన్నారు.మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ 'మేము ఎంతో మాకు అంతా' అనే నినాదంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ముఖ్య మంత్రి నిర్ణయించడం హర్షణీయమన్నారు.గత నాలుగు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.టీపీసీసీ అధ్య క్షుడు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకె ళ్తానని హామీ ఇచ్చారని చెప్పారు.ఈ అసెంబ్లీ సమావేశాల్లో వివాదాల జోలికి పోకుండా రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్య మంత్రిని కలిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలిని నియమించి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేం దర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు ముల్కల గోవర్ధన్ శాస్త్రీ,జిల్లా ప్రదాన కార్యదర్శి రామగిరి రాజమౌళి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శృంగారపు వెంకటే శ్వర్లు, పట్టణ అధ్యక్షుడు నాగులమల్యాల ప్రసాద్,అబ్బోజు కోటయ్య,నూతి రవిందర్ చారీ,గర్రెపల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## పొలం బాటలో విద్యుత్ అధికారులు

**100 కే.వి ట్రాన్స్ఫార్ ను ప్రారంభించిన ఎస్.ఈ, డీ. ఈ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 11 అక్షరం న్యూస్ :**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం ఎన్.పీ.డీ.సీ ఎల్ విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ కె. మాధవరావు మంథని డివిజన్ డీ.ఈ వి.ప్రభాకర్ పొలం బాటలో పాల్గొని, రైతులతో ముచ్చటించారు. ఓవర్ లోడ్ తగ్గించడానికి ఈ ప్రాంతంలో నూతన వంద కే.వి ట్రాన్స్ఫార్ ను ఎస్.ఈ, డి.ఈ లు కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతులకు రక్షణ చర్యలను అధికారులు వివరించారు. ప్రతి రైతు తొందరపడి విద్యుత్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని వారు కోరారు. ముఖ్యంగా ఫ్యూజ్ పోయినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతాగా ఫ్యూజ్ వేసుకోవద్దని వారు కోరారు. సర్వీస్ వైర్ కు జాయింట్ ఉండవద్దని కోరారు. నాణ్యతమైన కెపాసిటర్లు ఏర్పరచుకోవాలని కోరారు. పీవిసీ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు విద్యుత్ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమ ప్రాంతంలోని అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ కనకయ్య, రామగిరి ఏ.ఈ కే.మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ కే.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ ఏ నాగరాజు, లైన్ మెన్ లు ఏ శ్రీనివాస్, బి శివకుమార్, ఏ.ఎల్.ఎం లు రమేష్, ప్రభాకర్, అన్ మ్యాన్ లు జి చందు లక్ష్మణులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవా..?

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 11 అక్షరం న్యూస్:**

ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుకను బంద్ చేస్తా అంటివి ఇచ్చిన మాటకు కట్టుబడవా అని మంత్రి శ్రీధర్‌బాబును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీల మాదిరిగానే మంథని ప్రజలను మభ్యపెట్టేందుకు తాము గెలిచిన రెండు రోజుల్లోనే లారీలను ఆపేయిస్తా అని పదిహేను నెలలు గడిచినా ఇంకా ఎందుకు ఆపడం లేదని ఆయన ప్రశ్నించారు. మహదేవ్‌పూర్ నుండి కమాన్‌పూర్ వరకు ఇసుక లారీలు మరణమృదంగం మోగిస్తుంటే నిత్యం వరుస ప్రమాదాలతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మాపూర్‌లో, అడవిసోమన్‌పల్లిలో, కాటారం మండల కేంద్రంలో, రామయ్యపల్లెవద్ద వరుస ప్రమాదాలు చోటుచేసుకోగా సోమవారం కమాన్‌పూర్ వద్ద జరిగిన ప్రమాదంలో పోలీసుల కళ్ల ముందే కల్వచర్లకు చెందిన దొంతుల వాణి అక్కడికక్కడే మృత్యువాత పడిందన్నారు. ఇంకెంత మంది ప్రాణాలు బలైతే ఇసుకను బంద్ చేస్తారని, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అక్కడ మానేరులో ఒక్కటంటే ఒక్క క్వారీ కూడా నడవకుండా చర్యలు చేపడితే ఆ పని మీకెందుకు సాధ్యపడటం లేదని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం ఇసుక క్వారీలను బంద్ చేసి ఇసుక రవాణా ఆపకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే మీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, నాయకులు కన్నూరి శ్రీశైలం, దామెర శ్రీనివాస్, మాచీడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**4 బంగారు పతకాలు,2 వెండి పతకాలు సాధన**
**జాతీయ స్థాయి కరాటే -కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-11 అక్షరం న్యూస్**

జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు 2005లో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, మార్చ్ 9న పెద్దపల్లి జిల్లాలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కుంగ్ ఫూ -కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. జాతీయ స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 4 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించారని అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు మూడు బంగారు పథకాలు, కూనారం పాఠశాల విద్యార్థులకు ఒక బంగారు పతకం, మంగపేట పాఠశాల విద్యార్థులకు రెండు వెండి పథకాలు వచ్చాయని తెలిపారు.జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్ , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# 436 రూపాయల ప్రీమియంతో 2 లక్షల బీమా

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -పి.ఎం.జే.జే.బి.వై పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### 18 నుంచి 50 సంవత్సరాల వయసు వారు ఈ పథకంలో చేరవచ్చు
### పి.ఎం.జే.జే.బి.వై పథకం క్రింద 2 లక్షల రూపాయల బీమా చెక్కును పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-11 అక్షరం న్యూస్**

ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా 436 రూపాయల ప్రీమియం తో 2 లక్షల బీమా లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో పి.ఎం.జే.జే.బి.వై పథకం కింద సంబంధిత కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద గత 2 సంవత్సరాలలో పెద్దపెల్లి జిల్లా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బ్రాంచ్ ద్వారా 20 మందికి బీమా క్లెయిమ్ సెటిల్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్నవారు సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చెల్లించి పి.ఎం.జే.జే.బి.వై లో చేరవచ్చని, 55 సంవత్సరాల వయసు వరకు ప్రీమియం రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. బీమా కట్టిన వారు సాధారణంగా 30 రోజుల తరువాత మరణిస్తే , ప్రమాదవశాత్తు 24 గంటల తరువాత మరణిస్తే దరఖాస్తు చేసుకున్న 5 పని దినాలలో రెండు లక్షల రూపాయల బీమా సొమ్ము అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతం పీ.ఎం.జే.జే.బి.వై ప్రీమియం చెల్లించిన నూనె రవి గుండెపోటుతో మరణించడంతో అతని సతీమణి నూనె లక్ష్మి కి డెత్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకున్న 5 రోజులలో బీమా సొమ్ము 2 లక్షల రూపాయలు ఈరోజు అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా పీ.ఎం.జే.జే.బి.వై పథకాన్ని వినియోగించుకోవాలని తప్పనిసరిగా ప్రీమియం చెల్లించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, ఇండియన్ పోస్ట్ పేమెంట్ సీనియర్ మేనేజర్ కొట్టె శ్రీనివాస్ ,మేనేజర్ మోహన్ సాయి, తదితరులు పాల్గొన్నారు .



# రామగుండం నూతన సీపీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజేపి నేత సంధ్యారాణి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నూతన కమిషనర్గా పదవీ బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ని రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి కమిషనర్కి పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సన్మానించారు.

రామగుండం ప్రాంత అభివృద్ధికి మరియు శాంతి భద్రతల పరిరక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తామని, నగరంలో ప్రజాసమస్యల పరిష్కారంలో బీజేపీ పూర్తి సహకారం అందిస్తుందని కందుల సంధ్యారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి,తోట కుమారస్వామి మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ,గుండబోయిన భూమయ్య,కోడూరి రమేష్,సిలువేరు అంజి పాల్గొని, కమిషనర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ సర్కార్

### గరీబోల్ల కళలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుసాధ్యం
### పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు
### సీ.ఎం.ఆర్.ఎఫ్ మరియు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 11 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్ లో మంగళవారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 471 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) లబ్ధిదారులకు ?1.27/- (కోటి ఇరవై ఏడు లక్షల డెబ్బై ఏడువేల ఐదు వందల) రూపాయలు చెక్కులను మరియు పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 86 మంది కల్యాణలక్ష్మి, షాది ముభారక్ ?86,60,034/- లక్షల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్ గారితో మరియు నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 15 నెలల కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం 4,300 ఫైళ్లు ప్రభుత్వానికి పంపగా 6 కోట్ల 90 లక్షల 62 వేల రూపాయల విలువగల 2,590 చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. అలాగే నిమ్స్ లో ఉచిత వైద్యం కోసం 190 మందికి ఎల్ ఒ సి ఇప్పించినట్టు తెలిపారు. అలాగే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ముగ్గురు ఆర్తో డాక్టర్లు పని చేస్తున్నారని తెలిపారు. గత పాలకుల హయంలో ఒక నెలలో 300 నుండి 400 వరకు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఓపి 650 నుండి 800 వరకు, 60 నుండి 70 వరకు ఉన్న డెలవరీలు 200 వరకు పెరిగాయని అన్నారు. 50 పడకల ఆసుపత్రిని వంద పడకలకు అప్ గ్రేడ్ చేసుకున్నామని, నూతన భవనం నిర్మించిన తర్వాత ఇక్కడే %వీ=×% సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో కొత్తగా గుండె వ్యాధి డాక్టర్ ను నియమించినట్టు తెలిపారు. పేదలందరికీ ఫ్రీ వైద్యం అందించాలన్నదే మా లక్ష్యం అని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి, డబ్బు వృధా చేసుకోకుండా, జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీతో మిత్తి కూడా మాఫీ కాలేదని ఎద్దేవ చేశారు. అలాగే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించామని, పెద్దపల్లి నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయల బోనస్ డబ్బు రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఆరు మండలాలలోని ఆరు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించామని తెలిపారు. రానున్న కాలంలో దశల వారీగా ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, చర్మన్ అల్లా సుమన్ రెడ్డి, చింతపండు సంపత్, నర్సింహా రెడ్డి,కడర్ల శ్రీనివాస్, మూల ప్రేమ సాగర్ రెడ్డి,గజేవేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్, సందవేణి రాజేందర్, బండారు రామ్మూర్తి, మార్కెట్ డైరెక్టర్లు మరియు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీలు లేకపోతే సృష్టి లేదు మహిళలు

### అన్ని రంగాల్లో ముందుండాలి -ఎస్సై దీకొండ రమేష్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 11 (అక్షరం న్యూస్)**

మహిళలు చైతన్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం పోత్కపల్లిలోని వెలుగు జ్యోతి గ్రామైక్య సంఘం ఐకెపి సీసీ మారెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ మహిళలు ఎక్కడ పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని స్త్రీ లేకపోతే సృష్టి లేదని అన్నారు సమాజంలో మహిళలు ముఖ్యంగా అభివృద్ధి దిశలో సాగుతూనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతంలో మహిళలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారి పరిస్కారానికి వారి రక్షణగా మేము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన వారికి స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆడపిల్లలను బాగా చదివించాలని చిన్నస్థాయిలోనే చదువు మన్నించి బాల్య వివాహాలు చేయవద్దని, అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమకు సమాచారం అందిస్తే ఎవరికి తెలియకుండా తాము మీ వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి ముందుకు సాగుతామని ఎలాంటి సందర్భంలోనైనా తమకు నేరుగా ఫోన్ చేయాలని ఆయన సూచించారు. అనంతరం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి న స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులను పోలీసులు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివోఏ లావణ్య, స్థానిక పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ప్రవళిక, కానిస్టేబుల్ ధనలక్ష్మి, పోలీసు సిబ్బంది రాజేందర్,రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

### ..స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ
### కామన్ మెనూ డైట్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలి
### కూరగాయలు, పండ్లు, గుడ్ల నాణ్యత లేకపోతే వాడవద్దు
### లిలిరంగంపల్లిలోని మహాత్మజ్యోతిభా పూలే బీసి బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 11 అక్షరం న్యూస్**



ప్రభుత్వ గురుకులాల లో చదివే బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పెద్దపల్లిలోని రంగంపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిభా పూలే బీసి బాలికల గురుకులాన్ని తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి గురుకులంలో విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. హాస్టల్ కు విద్యార్థుల కోసం వచ్చే గుడ్లు కూరగాయలు, పండ్లు, బియ్యం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. 2 రోజుల మించి గుడ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు ఫ్రెష్ గుడ్లు విద్యార్థులకు అందించాలని అన్నారు. బీసి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు విద్యార్థినులు పూర్తి స్థాయిలో సిద్ధం అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గురుకులంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు తయారు చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ మణీ దీప్తి, ఉపాధ్యాయినులు విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### విగ్రహాల ఆవిష్కరణకు ప్రభుత్వం

# చొరవ తీసుకోవాలి....

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 11 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలకున్నటు వంటి ముసుగులను తొలగించి, ఆవిష్కరణ చేసేలా ప్రభుత్వం భాద్యత తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి డిమాండ్ చేసారు.అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల ముసుగులను తొలగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అన్నీ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలతో ఏర్పడిన జేఏసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెండవ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని దేవేందర్ రెడ్డి సందర్శించి సంఘీభావాన్ని వ్యక్తం చేసారు. గత ప్రభుత్వం లో నాటి ఎమ్మెల్యే రసమయి ఒక సంకల్పం తో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరణ చేయకుండా ఒక ఉన్నతాధికారి అడ్డుకోవడం వల్లే ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని అన్నారు.నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు, పొన్నం అనిల్,పాశం అశోక్ రెడ్డి,గుజ్జుల ప్రణీత్ రెడ్డి,చింతం శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బూట్ల శ్రీనివాస్ దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు.జేఏసి కన్వీనర్ లు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి,వంతడుపుల సంపత్,అంబాల సతీష్ లతో పాటుగా వివిధ పార్టీ లకు చెందిన సీనియర్ నాయకులు ఎల్కపల్లి సంపత్,సముద్రాల లక్ష్మణ్, పార్నంది జలపతి, ఉప్పులేటి రాజు,తాటిపెల్లి సంపత్,కొయ్యడ మురళి,గాజ సాగర్,అలువాల కూమార్,కామెర వెంకటేష్,చెన్నబోయిన రవి, మాతంగి రాజమల్లు,జేజేల సంపత్,కొమ్ము సంపత్,గొల్లపెల్లి మల్లేశం గౌడ్, తుర్పాటి అజయ్,ఇనుకొండ నరేష్,అలువాల రాజశేఖర్,మేకల మహేష్,పబ్బ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు అందజేత



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 11:**

విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కమలహాసన్ తెలిపారు. మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులతో పాటు వెల్ది మోడల్ స్కూల్లోని విద్యార్థులకు జనగామలో మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్బిఎస్ కె జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీవాణి, ఆర్ బిఎస్ కె మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ను పరామర్శించిన పోలీస్ కమిషనర్.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ /మార్చి 11 (అక్షరంన్యూస్)**

కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ మల్లెల నరేష్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరామర్శించారు.మంగళవారం నగరంలోని ఆరోగ్య హాస్పిటల్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. స్దానిక పోలీసులు అందుబాటులో వుండాలని ఆదేశించారు.విధినిర్వహణలో భాగంగాసత్తుపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ సోమవారం రాత్రి సత్తుపల్లి బస్టాండులో అంతర్రాష్ట్ర దొంగను పట్టుకునే ప్రయత్నం చేయటంతో కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు.. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు..

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ఆందరూ బాగుండాలి...

**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 11 (అక్షరం న్యూస్)**

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా బాగుండాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు.మన్నెంపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బీజేపీ నాయకులతో పాటుగా స్థానికులు పెద్దమ్మ తల్లిని సందర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి కి వస్త్రాలు సమర్పించి గ్రామంలో పాడి పంటలు, పశు సంపద తో పాటుగా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని కోరుకున్నట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు.ముదిరాజ్ అధ్యక్షులు గీకురు మల్లయ్య, గోదనం సాయిలు,స్థానిక బీజేపీ నాయకులు గొల్ల గణేష్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామెర రవి,వెంకటేష్, కందుకూరి వెంకటేష్, అరుకాల సత్తయ్య, పాములగారి రాజ్ కుమార్, గొల్ల శ్రీనివాస్, బీనపల్లి రాజయ్య, కందుకూరి నరేందర్, దేవరాజ్, కొలిపాక మల్లేశం,స్వామి, కొలకాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మేజర్ గ్రామపంచాయతీ పాలన అస్త వెస్తం...

### పడకేసిన పారిశుధ్యం..ఈవో నిర్లక్ష్యం...






**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 /తల్లాడ (అక్షరంన్యూస్)**

సర్పంచ్ లేకపోవడంతో ఈవో,ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పాలనపై దృష్టి సారించడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు, రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న గ్రిల్స్ ధ్వంసం అయ్యాయి, ఫౌంటెన్ ఏర్పాటు కోసం కొన్ని గ్రీల్స్ తొలగించారు. వాటిని తిరిగి ఏర్పాటు చేయలేదు, డివైడర్ల నిర్మాణానికి ఎమ్మెల్యేతో శంకుస్థాపన చేయించారు. ఈరోజు వరకు పనులు ప్రారంభించలేదు, నారాయణపురం వెళ్లే దారిలో వైన్ షాప్ దగ్గరలో ములుగునీరు నుంచి తటాకం ల మారింది, పందులు చేరి దుర్గంధం వెదజల్లుతుంది. ఎన్నిసార్లు ఈవో దృష్టికి తీసుకుని ఉన్న సమస్యలు పరిష్కరించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, తాగునీరు ఎప్పుడు సరఫరా చేస్తారు ఎవరికీ అర్థం కాని పరిస్థితి, పంచాయతీ ఆవరణలో మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. వాటికి ఒక మనిషిని కేటాయించకపోవడం నిప్రయోజనంగా మారాయి, క్కడి చెత్త అక్కడే మురుగు కాలంలో మురుగు నిల్వ ఉంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు, అనారోగ్యం పాలవుతున్నారు, తడి చెత్త పొడి చెత్తకు రెండు ట్రాక్టర్లు ఉన్న వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదు, ఎప్పుడు ట్రాక్టర్లు వస్తాయో తెలియని అయోమయ స్థితిలో ఉన్నామని ప్రజలు వాపోతున్నారు, స్థానికంగా ఈవో ఉండకపోవడం ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు, ఓ మిత్రులతో గంటల తరబడి ముచ్చట్లు ఆడడం ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి తో ప్రజలు విసుగు చెందారు.ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని గ్రామపంచా సమస్యల పరిష్కరించాలని ప్రజల కోరుతున్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి.. స్వచ్ఛంద హృదయాల చేయూత..!

**– తోచిన రీతిలో అందిస్తున్న సహాయం**
**– నేడే నిరుపేద కరుణ పెళ్లి**
**– మిగితాదాతలు ముందుకు రావాలని చంద్రకళ పిలుపు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నిరుపేద ఆడబిడ్డను ఆదుకునేందుకు పలువురి మానవ తామూర్తుల హృదయాలు స్పందిస్తున్నాయి. ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన కరుణ అనే నిరుపేద యువతికి ఇటీవల ఓ యువకుడితో పెళ్లి కుదిరింది. పెళ్లి చేసే స్తోమతలేని ఆ నిరుపేద కుటుంబం ఆర్థిక పరిస్థితిని చూసి చలిం చిపోయిన ఆ పెళ్ళికొడుకు, కట్నం తీసుకోకుండా యువ తిని పెళ్లి చేసుకోవడానికి స్వచ్ఛందంగా అంగీక రించాడు. కానీ, పుట్టింటి నుంచి ఆడబిడ్డకు తోచినంత పెళ్లి కానుకలు పెట్టి, పదిమందికి పెళ్లి భోజనం పెట్టీ ఘనంగా సాగనంపాలని తల్లిదండ్రులు ఆశపడుతున్నారు. కానీ ఇవన్నీ చేయడానికి చేతిలో చెల్లింగవ్వలేక మానసికంగా కుమిలిపోతున్న తల్లిదండ్రుల దినస్థితిని, శ్రీ సీతారామ సేవాసమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ తెలుసుకొని స్పందించారు. స్వచ్ఛంద సంఘాలు, దాతల సహకారంతో కరుణకు ఘనంగా పెళ్లి చేసి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం నింపాలని చంద్రకళ ఆకాంక్షించారు. దాతలు సందించాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా చంద్రకళ ఇచ్చిన పిలుపుమేరకు... పలు స్వచ్ఛంద సంఘాలతో పాటు దాతలు పెళ్లికూతురుకు చేయూతనిచ్చేందుకు ముందుకు వస్తున్నారు. ఈ నెల 12న బుధవారం కరుణ పెళ్లి జరగనుంది.

స్పందించిన దాతలు...ఇప్పటికే మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్-పుష్ప దంపతులు 10,000 రూపాయలు పెళ్లి ఖర్చు కింద అందజేయాగా, శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, లక్ష్మి, బొగెలత, కొండు రమాదేవి, సింగరేణి సంస్థ ఉద్యోగి క్రాంతి కుమార్, ఎన్టీపీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆకుల రాం కిషన్, కరీంనగర్ విజయలక్ష్మి ఫ్రెండ్స్ కిట్టి పార్టీ సభ్యులు, అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ వెల్ది కవిత అనంతరాములు, ఫైట్ ఫర్ బెటర్ సొసైటి తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో మట్టెలు, మంగళ సూత్రాలు, పెళ్లి బట్టలు, ఇతర విలువైన ఫర్నిచర్




సామాగ్రిని అందిం చారు. ఇదే తరహాలో క్వింటాల్ బియ్యం, వంట సరుకులు... మంగళవారం కూడా క్వింటాల్ బియ్యం, నూనె, పప్పు దినుసులు తదితర పెళ్లికి అవసరమైన సామాగ్రిని పెళ్లి కూతురు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, శశి అయ్య, అయిత శివకుమార్ పుష్ప, మద్దెల దినేష్, లేనిన్, రమేష్, గౌస్, కంది సుజాత, కొండు రమాదేవి తదితరులు పాల్గొన్నారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి స్పందించి తోచిన రీతిలో సహాయం చేసిన దాతలకు చంద్రకళ కృత్ఞతలు తెలిపారు.

## వార బంధీ సడలించి ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందించాలి..

### ధాన్యం బోనస్, రుణమాఫీ, రైతు భరోసా పెండింగ్ విడుదల చేయాలి...
### మిర్చి మద్దతు ధర క్వింటాకు రూ 25 వేల రూపాయలు
### ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి
### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 11 (అక్షరంన్యూస్)**

వైరా:– ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు కు చొరవ చూపాలి అని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని కోరుతూ మంగళవారం వైరా మండలం పుణ్యపురం గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు శు కుస్తాపన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి కి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఖమ్మం జిల్లా లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వివరించారు, ఖమ్మం జిల్లా లో 80 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని, గత రెండు సీజన్లో మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12, 13 వేల రూపాయలు ధర మాత్రమే రైతులు పొందుతూ ఉన్నారు అని అన్నారు.మిర్చి ఎగుమతులు , దేశీయ అవసరాలు, నూతన వంగడాలు పై తెగుళ్ల వైరస్ ల పై పరిశోధనలు సమగ్ర విధానం కోసం దేశంలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు అవుతు నాణ్యమైన మిర్చి దిగుబడులు సాధించిన ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. వైరా మండలం లో సన్న రకాల ధాన్యం బోనస్ 3000 మంది



రైతులకు 9 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉందని ఖమ్మం జిల్లా లో 23,345, మంది రైతులకు 65 కోట్ల రూపాయలు పెండింగ్ ఉందని వివరించారు, రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది అన్నారు, రైతు భరోసా అలస్యం అవుతుంది అని అన్నారు ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో,ఇతర ప్రాజెక్టులు పరిధిలో వారబంధి ఎత్తివేసిన ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగు నీరు అందించి పంట లు ఎండిపోకుండా కాపాడాలి అని విజ్ఞప్తి చేశారు. సిరిపురం ౹పుణ్యపురం కుర్నవల్లి లింక్ రోడ్డు బిటి రోడ్డు చేయా లని కోరారు. మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం చేయు టకు తనవంతు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివా సరావు,సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు,కట్టా దుర్గయ్య, చలపతి రెడ్డి,అయిలూరి శేషు రెడ్డి,వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, మాడపాటిరాజేష్, రైతులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నాసేన...

### వైరా నియోజకవర్గ కన్వీనర్ గా గుత్తా నాగేశ్వరరావు నియామకం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 11 (అక్షరంన్యూస్)**



వైరా నియోజకవర్గ మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నాసేన వైరా కన్వీనర్ గా గుత్తా నాగేశ్వరరావు నియామకం మహాసేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ సోమవారం వైరా నియోజకవర్గానికి మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాసేన ధర్నా కన్వీనర్ గా రెబ్బవరం గ్రామం చెందిన గుత్తా నాగేశ్వరావు ని నిమంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్గ శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలో మండల కమిటీలు గ్రామ కమిటీలు మహిళా కమిటీలు రైతు కమిటీలు వేసేటువంటి అధికారం ఈ యొక్క కన్వీనర్ కి ఉంటుందని ఇతని యొక్క పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా వైరా నియోజకవర్గంలో మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహాసేన ధర్నా వైరా నియోజకవర్గ కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచినటువంటి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. నా శక్తి వంచన లేకుండా వైరా నియోజకవర్గంలో మున్నూరు కాపుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తారని తెలియజేశారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎక్సమ్ ప్యాడ్స్, పెన్స్ కిట్ పంపిణీ




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 11 (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో ఆర్ సి గుడిపూడి వెంకటేశ్వరావు ఆర్థికసహాయం తో అందించిన ఎక్సమ్ ప్యాడ్స్ ఆండ్ పెన్స్ కిట్ ను జెడ్పీ హై స్కూల్ గరికపాడు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 10 టిహెచ్ క్లాస్ విద్యార్థులకు అందించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమము లో లయన్ గంగవరపు కిషన్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు డి. సత్యనారాయణ, అనభత్తుల రమేష్, గుడపాటి రవి స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 16 న దమ్మపేట లో జిల్లా

## అథ్లెటిక్స్ ఎంపికలు..

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 వ తేది అదివారం ఉదయం 8 గంటల కు జిల్లా స్థాయి జావెలిన్ మరియు 100 ,400 మీటర్ల పరుగుపందెం అంశాలలో పోటీలు, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేరె రెసిడెంటల్ స్కూలు గ్రౌండ్స్ ,దమ్మపేట లో నిర్వహిస్తామని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహిధర్ తెలిపారు. ఈ ఎంపికల, 14 ,16 ,18 మరియు 20 సంవత్సలా లోపు బాలబాలికలకు మరియు స్త్రీ , పురుషులకు ఉంటాయని .ఈ ఎంపికల లో ప్రతిభ చూపినవారిని ఈ నెల 23 వ తేదీ హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర పోటీలకు పంపుతామని ,కావున జిల్లా లోని అథ్లెట్లు ఈ నెల 16 న అదివారం ఉదయం 8 గంటల కు అథ్లెటిక్ కోచ్ జె.కృష్ణ కు రిపోర్టు చేయలని వివరాలకు 7013552707 సంప్రదించాలి తెలిపారు.

## వైరా మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి...

### జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి..
### ఇండ్లు నిర్మించాలి ..
### వైరా మున్సిపాలిటీ వద్ద ధర్నాను జయప్రదం చేయండి ..
### సిపిఐ(ఎం) నేతలు భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు.



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 11 (అక్షరంన్యూస్)**


వైరా మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని, జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి. ఇండ్లను నిర్మించాలి. వైరా నియోజకవర్గం కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వైరా మున్సిపాలిటీ వద్ద నేడు చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వైరా మేయిన్ రోడ్డులో విసృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, డంపింగ్ యార్డ్, రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని, రెషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. చాలి చాలని వేతనాలతో పనిచేస్తూ నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి మోసం చెస్తున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాలో పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, పైడిపల్లి సాంబశివరావు, రేగళ్ళ మంగయ్య, హరి వేంకటేశ్వరరావు, మాడపాటి మల్లికార్జున్, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ త్వరలో ఏర్పాటు....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు
### స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, మార్చి -11:**



మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందించేందుకు జిల్లాలో మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను వీ-హబ్ సహకారంతో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జిల్లాలో మహిళల వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ-హబ్ సహకారంతో త్వరలో మహిళ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభిస్తామని తెలిపారు. స్వశక్తి మహిళ సంఘాలకు వ్యాపారాల అభివృద్ధి, ఎంఎస్ఎంఈ పై అవగాహన పెంచుకోవాలని, నైపుణ్య అభివృద్ధి అవకాశాలు, వీటి ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాన్ని తెలియజేశారు. వ్యాపార అభివృద్ధి శిక్షణలు భాగంగా ఉత్పత్తి తయారీ మార్కెటింగ్ బ్రాండింగ్ వ్యాపార నిర్వహణ అంశాల లో మహిళలకు శిక్షణకు ఇచ్చి వ్యాపారాన్ని పెంచుకునే మార్గాన్ని అందించనున్నట్లు తెలిపారు. నైపుణ అభివృద్ధిలో భాగంగా ఆహార ఉత్పత్తి కలలు హస్తకళలు టెక్స్టైల్స్ వంటి రంగాల్లో సేమ్ ఉపాధి సాధనకు కావాల్సిన శిక్షణ అందిస్తామని అన్నారు.మహిళలు తాము అనుకున్న రంగంలో ఓపికతో ఉంటే విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒక వ్యాపారం ప్రారంభించిన వెంటనే అధిక లాభాలు రావడం సాధ్యం కాదని, ఒక 6 నెలలు, సంవత్సరం పాటు కష్టతరంగా ఉన్న తట్టుకునే నిలబడినప్పుడే మన వ్యాపారం అభివృద్ధి పొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ-హబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, వీ- హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ జై, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎఇవోగా అవార్డు అందుకుంటున్న భూక్య కల్పన ఉత్తమ ఎఇవోగా కల్పన



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 11:** ఉత్తమ వ్యవసాయ విస్తర్ణాధికారిగా మండలంలోని ఖిలాషాపూర్ ఎఇవోగా పని చేస్తున్న భూక్య కల్పన ఎంపికయింది. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా ఎఇవో కల్పన మంగళవారం అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి రాంనాయక్ తదితరులు పాల్గొన్నారు

## మల్కాపూర్ శివారులోని కల్వర్టులో స్కూటీతో కిందపడి వ్యక్తి దుర్మరణం





**జ్యోతి నగర్ ఎన్ టి పి స మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మల్కాపూర్ గ్రామానికి చెందిన మానాల వెంకటేశం మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని కల్వర్టు లో పడి మృతి చెందాడు. వెహికల్ అదుపుతప్పి కల్వర్టు లో పడి ఆయన మరణించినట్టు తెలుస్తుంది. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెనను మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికీ 20 సంవత్సరాలుగా ఈ వంతెన ప్రమాదకరంగానే ఉంది.

# త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గడువులోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి 25% రీబేట్ పోందాలి
### 1919 ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్, జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి
### త్రాగు నీటి సరఫరా, ఎల్.ఆర్.ఎస్, ఇందిరమ్మ ఇండ్లు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 11 అక్షరం న్యూస్** జిల్లాలో ఎక్కడా త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను కట్టుదిట్టంగా తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం లిసమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష త్రాగు నీటి సరఫరా, ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇండ్ల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తోలి కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.మన జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలో అప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే తయారు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని, దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అప్డేట్ చేస్తూ



ఉండాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజిలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ చేపట్టాల్సిన చర్యల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని అన్నారు.లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం పై తెలంగాణ ప్రభుత్వం గత నెలలో సవరణ జీఓ 28 తీసుకుని వచ్చిందని, ఎల్ఆర్ఎస్ కోసం పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రీబెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో క్రమబద్ధీకరణ పూర్తి కాని ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరగకుండా సబ్ రిజిస్టర్ లతో లింక్ చేశామని కలెక్టర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని అన్నారు .ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న సంబంధిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద నివృత్తి చేయడం జరుగుతుందని అన్నారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పని చేసి పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 13 గ్రామీణ మండలాల్లో పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 1919 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని, ఈ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్ జియో ట్యాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులతో అధికారులు చర్చించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణ పనులలోనే వివిధ దశలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం నిధులు విడుదల అవుతాయని అన్నారు.జిల్లాలోని మిగిలిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా తయారుచేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణచందర్ రావు ,ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సిఈఓ నరేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి

### రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట.
### పోలీసులు ఎల్లవేళలా ఉండి ప్రజలకు సేవలు అందించాలి.
### -మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 11(అక్షరం న్యూస్ )** హుస్నాబాద్ పట్టణంలో ఆధునిక టెక్నాలజీ తో నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీపీ) కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎం.రమేష్, ఐపీఎస్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలి.బాధితులకు అండగా నిలవాలని సూచించారు.బాధితులు ఏదైనా సమస్య గురించి పోలీస్ స్టేషన్కు వస్తే హక్కున చేర్చుకుని సామరస్యంగా సమస్యలు పరిష్కరించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ఏసీపీ కార్యాలయం అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.-ఎం.రమేష్ ఐపీఎస్ మాట్లాడుతూ.నూతనంగా నిర్మించిన ఏసీపీ కార్యాలయాన్ని మంత్రివర్యులుచే ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈరోజు నుండి ఈ కార్యాలయం నుండి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్,హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సీఐ శ్రీను, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ మార్చి 11:** స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 16న జరిగే సీఎం రేవంత్ రెడ్డిసభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివిచ్చి, సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు, రఘునాథపల్లి మండలంలోని కోమల్ల, గోవర్ధనగిరి, కంచనపల్లి, గబ్బెట, కోడూరు, రామన్నగూడెం, భాంజీపేట, శివాజీనగర్, మల్లంపల్లి. శ్రీమాన్నారయణపురం, ఎల్లారెడ్డిగూడెం గ్రామలలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశాలలో రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.సిఎం సభకు మండలం నుండి సుమారు 15 వేల మంది హాజరయ్యేటట్లు చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మేకల నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బొనాసి క్రాంతికుమార్, నీలం యువరాజ్, బంద కుమార్. నామాల బుచ్చయ్య, కుమారస్వామి, గొరిగె రవి రంగోజు ఈశ్వరయ్య, తిప్పారపు రవిందర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, వడ్లకొండ శివప్రసాద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన మా జీ ఎమ్మెల్సీ



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 11/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాకు చెందిన సభావత్ గం గారాం మూడు రోజుల క్రితం గుండె పోటు తో మృతి చెందడంతో విషయం తెలుసుకు న్న మాజీ ఎమ్మెల్సీ ఆల్ ఇండియా బంజా రా సేవ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ మంగళవారం బాధితకు టుంబానికి పరామర్శిం చారు బాధితకుటుంబ సభ్యు లకు మనోధర్యాన్ని కల్పించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యుల కు ఆర్థిక సహాయాన్నిఅందజేశారు ఆయన వెంటరాష్ట్ర బంజారానాయకులు కిషన్ సిం గ్ రాందాస్ నాయక్ ప్రతాప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా తదితరులు ఉన్నారు.

# గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోటను విజయవంతం చేయండి

### తేజావత్ వాసు నాయక్
### లంబాడి హక్కుల పోరాట సమితి
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
### బోడ రమేష్ నాయక్
### జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 11(అక్షరం న్యూస్)** గంగారం మండలం లో జంగాలపల్లి గ్రామంలో లంబాడి హక్కుల పోరాట సమితి గంగారం మండల అధ్యక్షుడు బోడ శంకర్ నాయక్ గారి ఆధ్వర్యంలో ఈనెల 29 న మానుకోటలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ , తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ధరావత్ హాతిరం నాయక్ బానోత్ రవి నాయక్ చైర్మన్ శివరాం నాయక్ బాలు నాయక్ దేవేందర్ నాయక్ రాందాస్ నాయక్ బిక్షపతి అనిత భద్రమ్మ,లక్ష్మి, బానోత్ సాయి నాయక్ బోడ సాయి నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 11 (అక్షరంన్యూస్)
వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు

వైరా నియోజకవర్గ పరిధిలో ఉన్న ఐదు మండలాల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడికి అందుబాటులో ఉండాలని వారి అభివృద్ధి ధ్యేయంగా పనిచేసుకుంటూ వెళ్తున్నామని ఈరోజు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లబ్ధిదారులైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, సీఎం సహాయ నిధి చెక్కులను అందించడం యొక్క ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించడం కార్తిక విసులపాటు అంతా దోహతి పడుతుందని ప్రతి పేదవాడికి లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి ఆడ కూతురు వాహనం రాష్ట్ర ప్రభుత్వం చేయూతని వారి అభివృద్ధి ధ్యేయంగా ఆర్థిక సాయం అందించడం బహస్కర కార్యక్రమాన్ని కొనియాడారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడు సంక్షేమ కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి అభివృద్దే ద్యేయంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు వస్తుంది ఈనాడు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పేదలకు అర్హులైన ప్రతి ఆడపడుచులకు ప్రభుత్వ చిరు కానుకగా అరుణ ఆర్థిక స్థితిగతులు పేదరికంలో వారి పిల్లలను చదివించి ఒక స్థాయికి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తారని వారి కూతుర్లకు వివాహం చేయడం భారంగా మారొద్దని వారికి ప్రభుత్వం తరపున చిరు కానుకగా లక్ష 16 రూపాయలను పెళ్ళి కానుకగా అందిస్తూ



వారి కుటుంబంలో ప్రభుత్వం భాగస్వామ్యం కావడం చాలా గర్వకారణంగా ఉందని ఈ యొక్క ఆర్థిక సహాయాన్ని మీ వెస్సులపాటును బట్టి ఉపయోగపడుతుందని ఆశిస్తూ ప్రతి ఒక్కరు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కంకణ బద్ధులై పనిచేస్తుందని రాష్ట్ర అభివృద్ధి దేంగా ప్రతి పేదవాడు అభివృద్ధి దయంగా సంక్షేమ పథకాలు అందిస్తూ రాస్తా అభివృద్ధిని పరుగులు పట్టిస్తూ ఈనాడు రాష్ట్ర ప్రభుత్వ నడుస్తుందని మీ అందరి ఆశీస్సులు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఏన్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, కారేపల్లి సింగరేణి మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ మర్కఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు, అధికారులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా సిపి సునీల్ దత్, మండల ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో, మరియు నాయకులు దాసరి దానియేలు, సూతకని జైపాల్, దొడ్డ పుల్లయ్య, పోదిల హరినాథ్, రాంపూడి రోశయ్య, లేళ్ళ వెంకట రెడ్డి, సురంపల్లి రామరావు, బోళ్ళ గంగారావు, పగడాల మంజుల, పాలెటి నరసింహారావు, పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, మట్టురు కృష్ణారావు, గద్దె మల్లికార్జున్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నాగనబోయిన కృష్ణ, గోస్ మధు, కోసూరి శ్రీను, గుమ్మ రోశయ్య, బీడీకే రత్నం, పొట్టపల్లి శ్రీను, పణితి శ్రీను, ధర్నా రాజశేఖర్, మల్లు రామకృష్ణ, నాగ సీతారాములు, కర్నాటి హనుమంతరావు, తెళ్ళూరి వీరయ్య, ఇటుకల మురళి, యంగల కృష్ణ, షేక్ జాన్ పాషా (గన్ను), ధరవత్ శంకర్ నాయక్, మున్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

## అధునాతన యంత్రాలతో పారిశుద్ధ్య విభాగం మరింత పటిష్టం చేస్తున్నాం... ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అధునాతన యంత్రాలతో పారిశుద్ధ్య విభాగాన్ని బలోపేతం చేసి రామగుండంను స్వచ్ఛ నగరం గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ వెల్లడించారు. పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 76.00 లక్షలతో కొనుగోలు చేసిన రెండు బ్యాక్ హెూ లోడర్ యంత్రాలు , రూ 4. 70 లక్షలతో కొనుగోలు చేసిన హ్యాండ్ ఫాగింగ్ యంత్రాలను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి మంగళ వారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ పై పారిశుద్ధ్య వాహనాల అద్దె భారం పడకుండా సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ , జెన్ కొ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు , కేశోరాం సిమెంట్ కంపనీలను భాగస్వాములను చేస్తూ నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగానికి అవసరమైన కొత్త యంత్రాలు సరఫరా చేసేలా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమారస్వామి , తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తఫా , కాంట్రాక్టర్లు విశ్వతేజ, మెరుగు రాజేష్ , విక్రమ్, నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో అంతరాష్ట్ర దోపిడీ దొంగలను అరెస్టు చేసిన ఏసీపీ రెహమాన్ సీఐ సాగర్ పోలీస్ సిబ్బంది...

- రెండు కార్లు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు...
- విలేకరుల సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసిపి రెహమాన్, సీఐ సాగర్, సర్కిల్ ఎస్ఐలు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి వైరా/11 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా లో అంతరాష్ట్ర దోపిడీ దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. వైరా మండలం దాచాపురం గ్రామం సమీపంలో ఆంధ్ర రాష్ట్రం సరిహద్దు నెమలి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలలో కారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు అంతరాష్ట్ర దోపిడి దొంగలను ఏసిపి రహమాన్, సిఐ సాగర్ సర్కిల్ ఎస్సైలు అరెస్టు చేశారు. దోపిడి దొంగల నుంచి 32 లక్షల రూపాయల విలువైన 24 లక్షల రూపాయలు విలువైన బంగారంరెండు కార్లు నాలుగు సెల్ ఫోన్లు దోపిడికి సిద్ధం చేసుకున్న కత్తులు కొడవళ్ళు పోలీస్ యూనిఫాం ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన

విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ .. గత నెలలో వైరా మున్సిపాలిటీ 9వ వార్డులోని లీల సుందరయ్య నగర్ లో సర్వే పేరుతో దోపిడి దొంగలు ఇంట్లో జొరబడి వృద్ధురాలపై దాడి చేసి 15 లక్షల రూపాయల విలువైన బంగారాన్ని అంతరాష్ట్ర దోపిడీ దొంగలు చోరీ చేశారని తెలిపారు.

ఈ కేసు విషయంపై వైరా ఏసిపి రహమాన్, సిఐ సాగర్ దోపిడి దొంగలను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అంతరాష్ట్ర దోపిడి దొంగలైన గుంటూరుకు చెందిన రాయపాటి వెంకన్న షేక్ నాగుల మేరా ఇద్దరు వ్యక్తులు తమిళనాడు రాష్ట్రానికి చెందిన ముత్తురాజు మురుగేషన్ ఉన్న విజయ్ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అరెస్టు అయిన దోపిడి దొంగలు ఎంతో నేరచరిత్ర కలిగిన వారిని ఒక్కో వ్యక్తిపై 20 నుంచి 30 దోపిడి కేసులు నమోదయ్యా యని తెలిపారు.



సోమవారం సాయంత్రం వైరా మండలం దాసాపురం గ్రామం ఆంధ్ర రాష్ట్రం నెమలి సరిహద్దు పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వైరా ఏసిపి రహమాన్ సిఐ సాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు వాహనాలను తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కారులో వెళ్తున్న నలుగురు వ్యక్తులను విచారించటంతో వారి వద్ద మారణాయుధాలు నకిలీ నంబర్ ప్లేట్లు లభించాయని వారిని విచారించటంతో దోపిడి దొంగలుగా ఆచూకీ లభించింది అని తెలిపారు. వైరా చోరీతోపాటు కర్ణాటక రాష్ట్రంలో మరో చోరీ చేశారని వారి వద్ద నుండి 30 తులాల బంగారం రెండు కార్లు నాలుగు సెల్ ఫోన్లు మారణాయుధాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశామని తెలిపారు. అరెస్ట్ అయిన దోపిడి దొంగలను మధిర కోర్టుకు రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పదంగా తిరిగే వారిపై పోలీసులకు సమాచారం అందించాలని సర్వే పేరుతో వచ్చిన వారిని వివరాలు తెలుసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైరా ఏసిపి యం. ఏ రహమాన్, సిఐ సాగర్,

వైరా సర్కిల్ ఎస్సైలు వంశీకృష్ణ భాగ్యరాజ్, బి. కొండలరావు, సూరజ్, వెంకటేష్, పవన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెండ్లి కి ఎన్టీపీసీసి రేవా అండ!!

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఎన్ టి పి సి విశాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు ?8768 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం జరుగబోయే పేదింటి అమ్మాయి కరుణ పెండ్లి కి ఇవ్వడం జరిగింది. అన్నపూర్ణ కాలనీ లోని శ్రీ సీతా రామ సేవా సమితి కోరిక మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందుకు సహకరించిన వారిలో అకుల రా%శీ%కిషన్, పి. మురళీ మోహన్, ఆకునూరి మల్లికార్జున్ రావు, పి హెచ్ ఎస్ గిరి కుమార్, జిగురు ఐలయ్య, బి లక్ష్మణ్, బి ఆర్ సి రెడ్డి, రమ కృష్ణ మూర్తి, బి.ఆత్మారా%శీ%, జి. లక్ష్మి నరసింహులు, సి హెచ్ నర్సయ్య, ఎస్ లక్షన్ బాబు, జనార్ధన్ రెడ్డి, ఎం వి ఆర్ శర్మ గార్లు సహకరించినందులకు ఎన్టీపీసీ రేవా తరపున ధన్యవాదాలు.

## 15 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నాం...రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్





జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస

లిగోదావరిఖని లక్ష్మీ నగర్ లో సింగరేణి సంబంధించిన 15 కోట్ల నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. మంగళవారం గోదావరిఖని చౌరస్తా సమీపంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పనులను ఆయన ప్రారంభించారు..లిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బొందల గడ్డలా మారుతున్న పారిశ్రామిక ప్రాంతాన్ని ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు లిఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లతో కలిసి వారి సలహాలతో నగరాన్ని పునర్ నిర్మిస్తున్నామని అన్నారు.అభివృద్ధి విషయంలో ఎక్కడ ఎవరిని ఇబ్బందులు పెట్టడం లేదని అన్నారు. అంతే కాకుండా అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు లిఅలాగే సింగరేణి స్థలాలను ఆక్రమించుకున్న వారి నుంచి భూములను తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించిన ఇప్పటికే డిజైన్ పూర్తి చేశామని, ఇందుకు ప్రజలు వ్యాపారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి సతీమణి మనాలి ఠాగూర్ ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ గారు సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ పెద్దల్లి ప్రకాష్ తిప్పారం శ్రీనివాస్ సింహాచలం తదితరులు ఉన్నారు

## ఆదరించి గెలిపించారు అభివృద్ధి చేసి చూపిస్తా

**ప్రతి గ్రామం మౌళిక వసతులతో అభివృద్ధి ఎమ్మెల్యే విజయ రమణారావు**



ఓదెల/పెద్దపల్లి మార్చి 11 (అక్షరం న్యూస్) ఆదరించి గెలిపించారు అభివృద్ధి చేసి చూపిస్తా ప్రతి గ్రామం మౌలిక వసతులతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే విజయరమణారావు మంగళవారం ఓదెల మండల కేంద్రంలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం కోసం 1 కోటి రూపాయల నిధులతో మరియు ఇందుర్తి, కొమిర గ్రామాలల్లో ఎస్సీ. సబ్ ప్లాన్ నిధుల కింద దాదాపు 30,00,000/- లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అన్ని మౌలికమైన వసతులతో ఆదర్శవంత మైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు.కా%శీ%గ్రెస్ ప్రభుత్వం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా ప్రతి గ్రామం ప్రతి రోడ్డు అదేవిధంగా వ్యవసాయ క్షేత్రాల కాడికి పోయే దార్లను కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు .

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,చీకట్ల మొండయ్య,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,బోడగుంట శంకర్, పడాల రాజు, కంకణాల భాస్కర్ రెడ్డి, రజినీకాంత్, బండారి శ్రీనివాస్ అంకం రమేష్ మాజీ మండల్ పరిషత్ ఉపాధ్యక్షులు అంబాల కొమురయ్య పిట్టల రవి కుమార్ గుండేటి ఐలయ్య యాదవ్ . గోపు నారాయణ రెడ్డి, సాంబమూర్తి, వీరయ్య, సంపత్ రెడ్డి, గోపతి సది, నాగపూరి రవి,చింతం కుమారస్వామి గడిగొప్పుల సంతోష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఐఏఎస్ జిల్లా సిపి సునీల్ దత్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 11 (అక్షరంన్యూస్) వైరా నియోజకవర్గ కేంద్రం వైరా మండలం నందు పూణ్యపురం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దాంట్లో భాగంగానే పైలట్ ప్రాజెక్ట్ కింద పుణ్య పురం గ్రామాన్ని ఎంపిక చేసుకొని సోమవారం రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రతి పేదవాడి కలను సహకారం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు నడుస్తుందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సహకారాన్ని నిర్వీర్యం చేసి వారి జీవితాలతో ఆడుకొని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసే అప్పుల ఊబిలో ముంచిన గత పాలకులు ఈనాడు ప్రతిపక్షంలో ఉండి ఏదో మాట్లాడాలని రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే అనేక ఆరోపణ చేస్తున్నారు అది ప్రజలు గమనిస్తున్నారు మీకు ప్రజల ఆల్రెడీ బుద్ధి చెప్పారు ఇలానే మీరు ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో మీ మనుగడ కూడా ఉండదని ఈ సభ ముఖంగా తెలియజేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ఈనాడు వారు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న



కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఫస్ట్ విడుదల నాలుగు 416500 ఇళ్లను అందించడం జరుగుతుంది దాంట్లో భాగంగా ఈరోజు వైరా నియోజకవర్గ పుణ్యపురం గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 109 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టు కింద అందించారు. ఇది చాలా శుభ పరిణామం చాలా ఆనందంగా ఉందని ఇది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యపడిద్దని కొనియాడారు అదేవిధంగా గత రాష్ట్ర ప్రభుత్వం గత పాలకులు చేసిన తప్పులు అనేకం పేదలకు ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేసింది ఇందిరమ్మ రాజ్యంలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చింది తప్పితే రాష్ట్రం విడిపోయాక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ఎన్నో మాయమాటలు చెప్పారు. తప్పితే ఒక్క ఇల్లు కూడా ఇచ్చి ప్రజలు ఆదుకున్న పాపాన పోలేదు మాయమాటలు చెప్పి ఫామ్ హౌస్కే పరిమితమైన గత పాలకులు ఈనాడు ప్రజల్లో తిరుగుతూ ప్రజల పక్షాన పని చేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుంటే అది చూసి ఓర్వలేని రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమాన్ని తీసుకొని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారు అది ఎవరో ప్రజలు నమ్మరు మీ కల్లబొల్లి మాటలు ప్రజలు ఎవరు నమ్మరని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మాజీ మర్కఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు, అధికారులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా సిపి సునీల్ దత్, మండల ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో, మరియు నాయకులు దాసరి దానియేలు, సూతకని జైపాల్, దొడ్డ పుల్లయ్య, పోదిల హరినాథ్, రాంపూడి రోశయ్య, లేళ్ళ వెంకట రెడ్డి, బోళ్ళ గంగారావు, పాలెటి నరసింహారావు, పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, మట్టూరు కృష్ణారావు, గద్దె మల్లికార్జున్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నాగనబోయిన కృష్ణ, గోస్ మధు, కోసూరి శ్రీను, గుమ్మ రోశయ్య, బీడీకే రత్నం, పొట్టపల్లి శ్రీను, పణితి శ్రీను, ధర్నా రాజశేఖర్, మల్లు రామకృష్ణ, నాగ సీతారాములు, కర్నాటి హనుమంతరావు, తెళ్ళూరి వీరయ్య, ఇటుకల మురళి, యంగల కృష్ణ, షేక్ జాన్ పాషా (గన్ను), ధరవత్ శంకర్ నాయక్, మున్న యాదవ్, తదితర పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా బయ్యారం(క్రాస్)...

- పినపాక కు కేంద్ర బిందువుగా క్రాస్ రోడ్డు
- ఆర్ అండ్ బి రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్న యజమానులు...
- బంబేలెత్తిపోతున్న ప్రయాణికులు...
- పలుమార్లు అధికారుల హెచ్చరికలు....
- నోటీసులను హెచ్చరికలను గాలికి వదిలేసిన యజమానులు....






భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, మార్చి 11 (అక్షరం న్యూస్): ఇ.బయ్యారం క్రాస్ రోడ్ పినపాక మండలానికి ఒక కేంద్ర బిందువు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు దీనికి తూర్పున రాధిక స్కూల్ ,శ్రీవిద్య స్కూల్లో, ఎలక్ట్రికల్ కార్యాలయం ,ఎస్ బి ఐ బ్యాంక్ పడమర రెవెన్యూ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయం, అగ్నిమాపక కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సర్కార్ దావకాన,సహకార బ్యాంక్ . ఉత్తరాన రక్షక బటన్ నిలయం కస్తూర్బా బాలికల ఆశ్రమం, ఐలాపురం బాలికల వసతి గృహం, దక్షిణాన ఎక్స్ లెంట్ భాష హై స్కూల్, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వంటి పెద్ద పెద్ద పరిశ్రమలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు స్కూల్లకు వెళ్ళుటకు మార్గంలో కేంద్ర బిందువుగా అడ్డరోడ్డు నిలిచింది. అంతేకాకుండా అన్ని గ్రామాలకు వ్యాపార పరంగా కిరాణా కూరగాయలు రెస్టారెంట్లు మద్యం షాపులు ప్రతి ఒక్క అవసరానికి క్రాస్ రోడ్డు ప్రయాణించక తప్పదు దాంతోపాటు మండలాలకు పక్క జిల్లాలకు, రాష్ట్రాలకు రవాణా కేంద్రంగా ఉంటుంది. ఈ క్రమంలో రోజుకు వేలాదిమంది ప్రయాణికులు ఉద్యోగ వ్యాపార రీత్యా ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్డు మార్గం గుండా వివిధ అవసరాల నిమిత్తం తమ ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి ఎలాంటి అవసరం ఉన్న క్రాస్ రోడ్డు కేంద్రం కావడంతో నిత్యం ఉదయం నుండి సాయంత్రం వరకు అధిక జనసాంద్రతతో రద్దీగా ఉంటుంది. ఈ క్రమంలో అన్ని విధాలగా సహకరించి ఆదర్శంగా ఉండాల్సిన ఎక్స్ రోడ్ లోని షాపు యజమాన నిర్వాహకులు. ఒక్కో షట్టర్ ముందు జిలేబి బండి, బజ్జీ బండి ,బోండా బండి, పళ్ళ చాపలు, చికెన్ షాపులు, సమోసా, పానీ పూరి వంటి వ్యాపారాలు, వాటికి సంబంధించిన ఫ్లెక్సీలు ఏకంగా రోడ్డు మీద పెట్టేస్తున్నారు. దీనివల్ల ప్రమాదాలు ఏర్పడతాయని అధికారులు పలుమార్లు హెచ్చరించిన సరే.. ఏమాత్రం పెడచెవిన పెట్టకుండా...తమను అడిగేది ఎవరు.... అడ్డుకునేది ఎవరు....? అన్నట్లుగా వారి ఇష్టానుసార శైలితో ప్రజలను, వాహనదారులను, అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తూ వారి పనులను ముందుకు సాగిస్తున్నారని చెప్పాలి. అధికారులు నోటీసులు అందజేసినప్పటికీ వాటిని సైతం లెక్కచేయకుండా వారు తమదైన శైలిలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసే పనులకి శ్రీకారం చుడుతున్నారని చెప్పక తప్పదు. అధికారులు ప్రమాదాల నివారణకు ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎగిరెగిరి పడ్డ చందంగా మా వ్యాపారాలు మాకు కావాలి ప్రమాదాలు జరిగితే మాకేంటి అధికారుల మాటలు, నోటీసులు వారికే సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తూ వారి వ్యాపారాలు కొనసాగితే చాలు మిగతాదంతా మాకు అనవసరం అనే రీతిలో క్రాస్ రోడ్ లో వ్యాపారస్తుల పనితీరు కనబడుతుంది. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి పరిమితికి మించి రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



హద్దులు దాటి రోడ్డు మీదకు వస్తే కఠిన చర్యలు-ఎస్సై రాజ్ కుమార్... ఈ బయ్యారం క్రాస్ రోడ్, పరిధిలోని షాపుల నిర్వాహకులు మీ హద్దులు దాటి రోడ్డు మీదకు ఇటువంటి షాపులు బోర్డు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. ఇప్పటికే పలుమార్లు హెచ్చరించాం... పద్ధతి మార్చుకొని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సహకరించాలి అన్నారు. లేని ఎడల చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరు అని పత్రికా ముఖంగా హెచ్చరించారు.

### హద్దులు మీరితే చర్యలు- ఎంపీఓ వెంకటేశ్వరరావు..

ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ప్రభుత్వ, పంచాయితీ నిబంధనలను ఎవరైనా అతిక్రమించినట్లయితే చట్టాలక అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పలుమార్లు హెచ్చరించాం. వాటిని పరిగణలోకి తీసుకొని చట్టాలకు లోబడి ప్రజలకు ఇబ్బంది లేకుండా షాపు నిర్వాహకులు యజమానులు వ్యవహార శైలి ఉండాలని లేనియెడల మేము తీసుకునే చట్ట పరమైన చర్యలకు బాధ్యులు అవుతారు అన్నారు.

# ఎన్టిపిసిలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు

జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ 54వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టులో ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం వేడుకల ఇతివృత్తం "వికసిత్ భారత్‌కు భద్రత మరియు శ్రేయస్సు కీలకం" అనే కార్యక్రమం ఈ కార్యక్రమానికి సానుకూల స్వరాన్ని ఇచ్చింది, ఇది తెలంగాణ ప్రభుత్వం కరీంనగర్‌లోని ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వై గంగాధర్ రెడ్డి మరియు గౌరవ అతిథి చందన్ కుమార్ సమంత, మరియు ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎన్టిపిసి గీత్‌తో కార్యక్రమం ప్రారంభమైంది. భద్రతా పద్ధతుల్లో చేరికకు నిబద్ధతను ప్రతిబింబిస్తూ భద్రతా ప్రతిజ్ఞను మూడు భాషలలో చేశారు.

డీజీఎం (భద్రత) డి వ బహేకర్ హాజరైన వారికి స్వాగతం పలికారు. ఏ జీఎం (భద్రత) శ్రీ సుప్రకాష్ చక్రవర్తి 2024 సంవత్సరానికి రామగుండం మరియు తెలంగాణ భద్రతా నివేదికను సమర్పించారు. గణనీయమైన భద్రతా అవార్డులను సాధించడంలో సహకరించిన అన్ని వాటాదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ముఖేష్ కుమార్, రాజేశ్వర్, అంజనా రంజన్ దాష్ మరియు శ్రీ అలోక్ కుమార్ త్రిపాఠితో సహా అనేక మంది ప్రముఖులు భద్రత మరియు భద్రతా సంస్కృతిని పెంపొందించడం గురించి వివరించారు. ముఖ్య అతిథి వై గంగాధర్ రెడ్డి భద్రత యొక్క ప్రాముఖ్యతను చారిత్రక ఉదాహరణలతో అనుసంధానించారు, హాజరైన వారందరూ తమ భద్రతా ప్రవర్తనలను మెరుగుపరచుకోవాలని కోరారు.




చందన్ కుమార్ సమంత కూడా సమావేశంలో ప్రసంగించారు, టౌన్‌షిప్ మరియు ప్లాంట్ ప్రాంతాలలో అనుసరించాల్సిన ముఖ్యమైన రహదారి భద్రతా పద్ధతులను హైలైట్ చేశారు. ప్రమాదం లేని కార్యాలయాన్ని నిర్ధారించడానికి భద్రతా నియమాలు మరియు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్ని ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులను కోరారు.



ఈ కార్యక్రమం సంస్థలో మరియు వెలుపల బలమైన భద్రతా సంస్కృతిని పెంపొందించడానికి సమిష్టి నిబద్ధతను నొక్కి చెప్పింది. 2025 జాతీయ భద్రతా వారం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలకు కూడా బహుమతి పంపిణీ చేయబడింది, మొత్తం 200 బహుమతులు ప్రదానం చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు, దాదాపు 500 మంది సభ్యులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవహరించిన తెలంగాణ ప్రభుత్వం కరీంనగర్‌లోని ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వై గంగాధర్ రెడ్డితో సహా గౌరవనీయ అతిథులు హాజరయ్యారు. ఇతర ప్రముఖులలో శ్రీ చందన్ కుమార్ సమంత,బీ జనరల్ మేనేజర్లు అలోక్ కుమార్ త్రిపాఠి, రామగుండం అంజనా రంజన్ దాష్,, తెలంగాణబీ ముఖేష్ కుమార్, సీనియర్ కమాండెంట్, బీ మరియు పాఠశాల పిల్లలతో పాటు వివిధ ఏజెన్సీల నుండి అనేక మంది యూనియన్ ప్రతినిధులు మరియు ఉద్యోగులు ఉన్నారు. పాల్గొన్న వారందరి మరియు సహకారుల కృషిని అభినందిస్తూ, భద్రతా మేనేజర్ రాఘవేంద్రన్ ఎన్ ఆర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడంతో కార్యక్రమం ముగిసింది.

## ఎంపీ శ్రీమతి రేణుకా చౌదరి ని మర్యాద పూర్వకం గా కలిసిన టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 11 (అక్షరంన్యూస్) కేంద్ర మాజీమంత్రివర్యులు, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి ని మర్యాద పూర్వకం గా కలిసిన టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మండల కాంగ్రెస్ నాయకుడు కట్ల నాగరాజు, కట్ల శ్రీకాంత్, రేచర్ల రాముడు .

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత అభివృద్ధికి కేంద్రం చేపట్టిన చర్యలేంటి..?

- డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహక వివరాలేంటి ?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (అక్షరంన్యూస్)

ఖమ్మ: వాతావరణ పరిస్థితులకు అనుగుణం గా వ్యవసాయ సాంకేతికత అభివృద్ధికి కేంద్రం చేపట్టిన చర్యలేంటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహక వివరాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే) అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి భగీరథ్ చౌదరి సమాధానమిచ్చారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ (DA&FW) ICAR ద్వారా వాతావరణాన్ని తట్టుకోగల వ్యవసాయ సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి మరియు అవుట్-స్కేలింగ్ చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంట రకాలను అభివృద్ధి చేయడం, మారుతున్న వాతావరణానికి అనుగుణంగా సుస్థిర వ్యవసాయం కోసం జాతీయ మిషన్ (%చీమీూా%)ని అమలు చేస్తుంది. ప్రధాన మంత్రి-రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద క్రాప్ డైవర్సిఫికేషన్ ప్రోగ్రాం, పంజాబ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ పంటల విధానానికి చర్యలు చేపడుతున్నాం. పొగాకు పండించే రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో విస్తరించబడింది. మొత్తం 731 కృషి విజ్ఞాన కేంద్రా (కెవికె) లలో అనేక కార్యకలాపాలు చేపట్టబడ్డాయి. %చీ×జ=ూ% ద్వారా అనేక రాష్ట్రాలు మరియు 5 కేంద్ర పాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న %ఖఎఖ%ల ద్వారా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయబడ్డాయి. సకాలంలో వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టడంలో, గ్రామ వాతావరణ ప్రమాద నిర్వహణ కమిటీలు, విత్తన మరియు పశుగ్రాసం బ్యాంకులు మరియు అనుకూల నియామక కేంద్రాలు వంటి గ్రామ స్థాయి సంస్థలను కూడా కలిగి ఉన్నాయి..

## విద్యుత్ టవర్ ఎక్కి బీహార్ యువకుని హంగామా






జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి కాకతీయ నగర్ కాలనీకి చెందిన అజయ్ అనే రోజువారి కూలి విద్యుత్ టవర్ పైకి ఎక్కి అక్కడి నుండి దూకుతానని బెదిరిస్తూ సుమారు గంటకు పైగా హంగామా సృష్టించాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం ఎన్టిపిసి మేడిపల్లి చౌరస్తా వద్ద జరిగింది. అజయ్ తో పరిచయమైన మహిళ మాట్లాడడం లేదని ఆవేశంతో విద్యుత్ టవర్ పై వరకు ఎక్కి అక్కడి నుండి దూకుతానంటూ బెదిరించాడు . విషయం తెలిసిన వెంటనే గోదావరిఖని ఏసిపి మడత రమేష్ రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ అక్కడికి చేరుకొని టవర్ ఎక్కిన అజయ్ నీ క్రిందకి దిగాలని తెలిపిన వినలేదు, తనతో పరిచయమైన మహిళా మాట్లాడలేదని ఆవేశంతో తెలిపాడు, సుమారు గంటసేపు పోలీసులు కిందికి దిగాలని కోరిన వినకపోవడంతో తనతో పరిచయం ఉన్న మహిళను పిలిపించి మాట్లాడించడంతో కిందికి దిగాడు. వెంటనే పోలీసులు అతనిని అదుపులో తీసుకొని వైద్య పరీక్షల కోసం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, సదరు మహిళ తనను అజయ్ వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## సీనియర్ అడ్వకేట్, కాంగ్రెస్ నాయకులు అయితా గంగాధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 11 (అక్షరంన్యూస్)



సీనియర్ అడ్వకేట్, పాల్వంచ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయితా గంగాధర్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పాల్వంచ మండల పరిధి లక్ష్మీదేవిపల్లి లోని గంగాధర్ నివాసంలో ఆయనను కొత్వాల శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్ విఆర్ కె ఆచార్యులు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, అజ్మీర రమేష్, గంధం సతీష్, రాపోలు ఆనంద్, హరి, బండి ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## సమంతతో మరోమారు నందిని మూవీ



స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రోడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ÷నిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.



## రెజ్లర్లకు భారీ ఊరట..

### డబ్ల్యుఎఫ్ఐపై పై సస్పెన్షన్‌ను ఎత్తివేసిన కేంద్రం



రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా-డబ్ల్యుఎఫ్ఐపై విధించిన సస్పెన్షన్‌ను కేంద్ర క్రీడాశాఖ ఎత్తి వేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్ల నిర్వహణకు అంతర్జా తీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది. అండర్-15, అండర్-20 జాతీ య ఛాంపియన్‌షిప్‌లను హడావిడిగా ప్రకటించినందుకు 2023 డిసెంబరు 24న డబ్ల్యుఎఫ్ఐని కేంద్రం సస్పెండ్ చేసింది. డబ్ల్యుఎఫ్ఐకి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృ త్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధిం చింది. అయితే మాజీ డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు పట్టున్న గోండాలోని నందినినగర్‌లో జాతీయ ఛాంపియన్ షిప్ నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం కేంద్రం ప్రభుత్వా నికి ఆగ్రహం తెప్పించింది. ఆ కారణంగానే డబ్ల్యుఎఫ్ఐను సస్పెండ్ చేసింది. తాజాగా దిద్దుబాటు చర్యలు తీసుకున్నం దున సస్పెన్షన్ ఎత్తివేయాలని నిర్ణయించినట్లు కేంద్రం పేర్కొంది.

# రికార్డులు సృష్టిస్తున్న ఛావా

### బాహుబలి-2 కలెక్షన్లను అధిగమించి వసూళ్లు

విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పుడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.







# దెబ్బకొట్టిన క్లైమాక్స్ సెంటిమెంట్




సూపర్ స్టార్ మహేష్ బాబుకి టాలీవుడ్‌లో ఫ్యాన్ ఫాలోయి ంగ్ ఎక్కువే. ఆయన సినిమాల కోసం అభిమానులు ఎప్పుడూ ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం మహేష్.. రాజమౌళితో భారీ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ సినిమా ఎలా ఉంటుంది, ఎన్ని సంచలనాలు సృష్టిస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు.అయితే తాజాగా మహేష్ మూవీ క్లైమాక్స్‌లకి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది. మహేష్ బాబు నటించిన బాబీ సినిమా కోసం రెండు క్లైమాక్స్‌లు షూట్ చేశారట. ఇప్పటి జనరేషన్ వాళ్లకి ఈ విషయం తెలియదు. మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ జంటగా శోభన్ దర్శకత్వంలో 2002లో బాబి సినిమా రూపొందింది. సినిమా మహేష్ నటించిన తొలి లవ్ స్టోరీ మూవీ కాగా, ఈ సినిమాకి మణిశర్మ మ్యూజిక్ అందించారు. ప్రకాష్ రాజ్, రఘువరన్, బ్రహ్మానందం, సునీల్, రవిబాబు ఇలా భారీ కాస్టింగ్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. 'టక్కరి దొంగ ' లాంటి కౌబాయ్ మూవీ తరువాత మహేష్ నుండి వచ్చిన ఈ మూవీపై అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ అయ్యాక ఫ్యాన్స్ చాలా డిజప్పాయింట్ అయ్యారు. అందుకు కారణం క్లైమాక్స్ లో మొత్తం అందరూ చనిపోతారు. హీరో మహేష్ బాబు, హీరోయిన్ ఆర్తి అగర్వాల్ కూడా పోలీస్ కాల్పుల్లో చనిపోవడంతో సినిమా ఎండ్ అయిపోతోంది. అయితే ఇది మహేష్ ఫ్యాన్స్‌ని నిరాశకు చేసింది. పెద్ద గొడవ చేశారు. సెకండ్ షో సమయానికి డిజాస్టర్ అన్నారు. దాంతో ప్రొడక్షన్ టీం హడావుడిగా మరో చిన్న సీన్ షూట్ చేసి క్లైమాక్స్ మార్చేశారు. దాని ప్రకారం సినిమాలో ఆర్తి అగర్వాల్ తండ్రి ప్రకాష్ రాజ్ వచ్చి పోలీస్ కాల్పుల్లో గాయపడిన మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ ని హాస్పిటల్ కి తీసుకువెళ్లినట్టు చూపిస్తారు. ఇక చివరికి ఇద్దరికి పెళ్లి చేసి శుభం కార్డ్ వేస్తారు. అలా చేసిన కూడా సినిమా రిజల్ట్ మారలేదు. ఈ సినిమా రిలీజ్ అయిన మూడు నెలల గ్యాప్‌లో ఒక్కడు చిత్రం రిలీజ్ అయి మహేష్ కెరియర్‌ని పూర్తిగా మార్చి వేసింది. ఫ్యాన్స్ కు 'ఒక్కడు ' ఫుల్ మీల్స్ పెట్టేసింది. ఆ సక్సెస్ తో 'బాబీ ' గాయాన్ని మర్చిపోయారు ప్రిన్స్ అభిమానులు.



## నాకు రావాల్సిన గుర్తింపు రావడం లేదు

### టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్

కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ గెలిచినా.. తనకు రావాల్సిన గుర్తింపు రాలేదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. అయినా తాను హార్డ్ వర్క్‌ను కొనసాగించానని తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోనే కేకేఆర్ టైటిల్ గెలిచింది. శ్రేయస్ అయ్యర్ కంటే ఆ జట్టు మెంటార్‌గా గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ గుర్తింపు లభించింది.కెప్టెన్‌గా టైటిల్ అందించినా.. శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దాంతో అతను ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి తమ కెప్టెన్‌గా నియమించింది. తాజాగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 5 మ్యాచ్‌ల్లో 243 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో అక్షర్ పటేల్, విరాట్ కోహ్లీలతో కలిసి కీలక భాగస్వామ్యాలను నమోదు చేశాడు. %జ%ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించడం చాలా సంతృప్తినిచ్చింది. నిజం చెప్పాలంటే.. ఇదో ఒక ప్రయాణం. నా జీవితంలోని ఈ దశలో నేను చాలా నేర్చుకున్నాను. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం నేను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాను. దాంతో నేను ఎక్కడ తప్పు చేశాను? ఏమి చేయాలా? నా ఫిట్‌నెస్ ఎంత మెరుగుపర్చుకోవాలి? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఒక టైమ్ టేబుల్ సిద్ధం చేసుకొని నా శిక్షణను కొనసాగించాను. నేను మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాలపై ఫోకస్ పెట్టాను.

# చదవడంలో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

**ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా రిసోర్స్ పర్సన్ నల్ల రవి**



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా,మార్చి11అక్షరం న్యూస్:ఆంగ్లము, తెలుగు, గణితాంశాలలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా రిసోర్స్ పర్సన్ రవి అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష విద్యారంగం మీద ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, విద్యార్థులు 100 శాతం సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరినారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి, ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థుల ప్రతిభ అంశాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తపరిచినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయురాలు అనిత పాల్గొన్నారు.

# దాసాంజనేయ ఆలయ కమిటీ చైర్మన గా చావా శ్రీనివాసరావు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 11 (అక్షరంన్యూస్)

వైరా ప్రాజెక్టు అలుగుల వద్ద గల పురాతన దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు సమావేశం చింత నిప్పు వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత నెల 23వ తారీకు నాడు జరిగినటువంటి శ్రీ హనుమాన్ చాలీసా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవము మరియు అన్నదాన కార్యక్రమాలకు వచ్చినటువంటి విరాళాలు మరియు అయిన ఖర్చులు మొదలగు అంశాలు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీని (స్వచ్ఛంద ఆలయ సేవ, కార్యక్రమాల నిమిత్తం ) పునర్వ్య వ్యవస్థీకరించారు.

ఆలయ కమిటీ అధ్యక్షులుగా చావా శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ప్రకటించారు గౌరవ అధ్యక్షులుగా ముళ్ళపాటి సీతారాముల పెద్దిరెడ్డి రామకృష ఉపాధ్యక్షులుగా మన్నేపల్లి ప్రదీప్ కార్యదర్శి ఏలూరు వెంకటేశ్వరరావు కోశాధికారి మిట్టపల్లి కిరణ్ కుమార్ సహాయ కార్యదర్శిగా పెద్దప్రోలు లక్ష్మయ్య ఉపాధ్యక్షురాలుగామాదినేని సునీతమహిళా కార్యదర్శిగా రాయల అన్నపూర్ణ కార్యదర్శులుగా ఎరమల శ్రీనివాస రెడ్డి . జాలాది కోటేశ్వరరావు తాళ్లపల్లి కృష్ణారావు హరి రమేష్ గ్రంధె విశ్వేశ్వర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా దాసాంజనేయ స్వామి ఆలయ పరిసరాల్లో ఉన్న ఉప్పలమ్మ తల్లి మరియు ఎల్లమ్మ తల్లి అభివృద్ధి కమిటీని కూడా నిర్వాహకులు ప్రకటించారు గుడులు అభివృద్ధి చైర్మన్ గా పెద్దిరెడ్డి రామకృష్ణ సభ్యులుగా ఊరుకొండ శ్రీనివాసరావు బండారుపల్లి రవీంద్రబాబు చెరుకూరి శ్రీనివాసరావు రేగళ్ల శ్రీనివాసరావు చావా కాంతారావు వెలిశెట్టి నరసింహారావు మేక నాగేశ్వరరావు మాడపాటి కిషోర్లను ఏకగ్రీవంగా ఆమోదించారు చైర్మన్ లుగా ఎన్నికైన చావా శ్రీనివాసరావును పెద్దిరెడ్డి రామకృష్ణను చింత నిప్పు వెంకటయ్య ఊరుకొండ వెంకటేశ్వరరావు తదితరులు అభినందన తెలిపి ఘనంగా సన్మానించారు.

# మళ్లీ నటించేందుకు సిద్ధంగా నటి రంభ

అలనాటి నటి రంభ మరోమారు అలరించేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే తెరంగేట్రం చేసేందుకు రెడీగా ఉన్నారు. 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. 'రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను' అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు.


# క్రీడోదయం

# జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ ఈ నెల మూడో వారంలో, 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ? మజాను ఆస్వాదించిన క్రికెట్ ప్రియులు, ఇప్పుడు ఐపీఎల్ కొత్త సీజన్‌పై దృష్టి పెట్టారు. క్రికెట్ అభిమానుల కోసం, ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో 100 రూపాయల రీఛార్జ్ ప్లాన్‌ను పరిచయం చేసింది. కొన్నాళ్ల క్రితం లాంచ్ అయిన ఈ కొత్త ప్లాన్ "డేటా ఓన్లీ" రీఛార్జ్ ప్యాక్. దీనిలో 100 రూపాయల రీఛార్జ్‌తో మీకు 5 జీబీ డేటా, 90 రోజుల జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ? లభిస్తుంది. డేటా ప్రయోజనాలతో కూడిన ఈ ప్యాక్ ప్రస్తుతం జియో రీఛార్జ్ ఫ్లాట్‌ఫామ్ లో అందుబాటులో ఉంది. జియో సినిమా %డ% డిస్నీం హాట్‌స్టార్ విలీనం తర్వాత, రిలయన్స్ జియో తన అన్ని రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి బేసిక్ జియో సినిమా బెనిఫిట్‌ను తొలగించింది. ఈ నేపథ్యంలో, మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే 18వ సీజన్ ఫీవర్‌ను మీరు మిస్ కాకూడదు అనుకుంటే జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఈ ప్యాక్ తీసుకుంటే 90 రోజులు చెల్లుబాటు గడువు ఉంటుంది.

దీనిలో యూజర్‌కు మొత్తం 5 జీబీ హై స్పీడ్ ఇంటర్నెట్ లభిస్తుంది.5 జీబీ పరిమితి అయిపోయిన తర్వాత కూడా డేటా అందుబాటులో ఉంటుంది. కాకపోతే, అప్పుడు ఇంటర్నెట్ వేగం 64 కేబీపీఎస్ కు పరిమితం అవుతుంది. జియో 100 రూపాయల ప్రీపెయిడ్ ప్లాన్‌ను బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్ అని చెప్పుకోవచ్చు. దీని ద్వారా మీరు స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టీవీలో 1080%జూ% రిజల్యూషన్‌లో 90 రోజుల పాటు కంటెంట్ చూడవచ్చు. ఇది అభిమానులకు బెస్ట్ ఆప్షన్ అవుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దీనిలో కాలింగ్ లేదా ఎస్ఎంఎస్ సౌకర్యం ఉండదు. జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో కూడిన ఈ కొత్త 'డేటా ఓన్లీ ప్యాక్'ను యాక్టివేట్ చేయడానికి, వినియోగదారులు బేస్ ప్లాన్ తీసుకోవాలి లేదా మీ ఫోన్‌లో ఇప్పటికే ఉండాలి. ఐపీఎల్ ప్రియుల కోసం మరో రెగ్యులర్ ప్లాన్ కూడాలో లిస్ట్ అయి ఉంది, దానిలోనూ జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ పొందొచ్చు. ఆ ప్లాన్ ధర 149 రూపాయలు, 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. దీనిలో కంటెంట్‌ను కేవలం ఒక్క పరికరంలో మాత్రమే చూడగలరు. ఇది ప్రీమియం ప్లాన్ కాదు కాబట్టి ప్రకటనలు కూడా ఉంటాయి. అయితే, 100 రూపాయల ప్లాన్‌లో, వినియోగదారులు స్మార్ట్‌ఫోన్ %డ% స్మార్ట్‌టీవీ రెండింటిలోనూ మ్యాచ్‌లను చూడొచ్చు. ఇంకా, జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమ్ అవుతున్న వెబ్ సిరీస్‌లు, సినిమాలను కూడా 1080పీ రిజల్యూషన్‌లో వీక్షించవచ్చు. దీనితో పోలిస్తే, జియో హాట్‌స్టార్ సూపర్ ప్లాన్‌కు సమానమైన స్టాండ్ ఎలోన్ రీఛార్జ్ ప్లాన్ మరొకటి ఉంది, దాని ధర 299 రూపాయలు.




# ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును వరుణ్‌కే అందించేవాడిని

**టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్**

మొదటి నుంచి చివరి మ్యాచ్ వరకూ ఎంతో అద్భుతంగా ఆడి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది రోహిత్ సేన. ఫైనల్ మ్యాచ్‌లో కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న రోహిత్ శర్మను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వరించగా, న్యూజిలాండ్ యంగ్ క్రికెటర్ రచిన్ రవీంద్రకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అయితే, ఈ విషయంపై టీమ్ఇండియా మాజీ క్రికెటర్? రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. రచిన్‌కు బదులుగా టీమ్ఇండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఈ అవార్డుకు ఎంచుకోవాల్సిందని ఆయన అభిప్రాయపడ్డాడు. రీసెంట్?గా తన యూట్యూబ్ ఛానల్ 'యాష్ కి బాత్'లో అశ్విన్, వరుణ్‌పై తన స్టైల్?లో ప్రశంసలు కురిపించాడు. "ఏదేమైనా, నా దృష్టిలో ఛాంపియన్స్ ట్రోఫీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' మాత్రం వరుణ్ చక్రవర్తే. తను టోర్నీ మొత్తం ఆడకపోవచ్చు. అయితే ఆడిన మ్యాచ్‌లో పెద్ద ఎఫెక్టే చూపించాడు. వరుణ్ లేకపోతే టీమ్ఇండియా గేమ్ మరోలా ఉండేదేమో! తను నిజంగానే ఓ 'ఎక్స్' ఫ్యాక్టర్. గ్లెన్ ఫిలిప్స్‌ను అతడు ఔట్ చేసిన విధానం అద్భుతం. నేనే జడ్జీనైతే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును



వరుణ్‌కే అందించేవాడిని. అందుకు అతడు కచ్చితంగా అర్హుడే" అని చెప్పుకొచ్చాడు.ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తున్న టైమ్?లో వరుణ్ చక్రవర్తిని ముందుగా తీసుకురావడంపై అశ్విన్ చేసిన పోస్ట్ విమర్శలకు దారితీసింది. ఆ విషయం ఇది తనను ఆశ్చర్యానికి గురిచేసిందని, ఇదేం సరైన నిర్ణయం కాదంటూ ఆయన పేర్కొన్నాడు. ఇప్పుడు ఇలా మాట్లాడటం వల్ల పలువురు అభిమానులు అశ్విన్?పై నెట్టింట మండిపడు తున్నారు. ఈ క్రమంలో తన పోస్ట్‌పై అశ్విన్ తాజాగా క్లారిటీ ఇచ్చాడు. "నేను పెట్టిన ట్వీట్ కెప్టెన్సీ గురించి అని భావించడం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే అభిమానుల పిచ్చితనం ఇది. వరుణ్‌ను ముందుగానే బౌలింగ్ అటాక్‌లోకి తేవాలని, న్యూజిలాండ్ ఆటతీరు మనపై ఎలా ఒత్తిడి తెచ్చిందో చెప్పడానికే నేను ఆ ట్వీట్ వేశాను" అని క్లారిటీ ఇచ్చాడు.

# నెట్ రన్ రేట్ విషయంలో వెనుకబడ్డ ముంబై

**ఆర్సీబీపై గెలుస్తేనే నేరుగా ఫైనల్లోకి అడుగు!**

డబ్ల్యూపీఎల్ 2025 నాకౌట్ మ్యాచ్ లపై స్పష్టత వచ్చింది. తాజాగా ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఓటమిపాలవ్వడంతో గుజరాత్ జెయింట్స్ జట్టు ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధించింది. ఇక మంగళవారం ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఫైనల్లో అడుగుపెట్టేది ఎవరో తెలియనుంది. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు పది పాయింట్లతో ప్లే ఆఫ్స్ లోకి ప్రవేశించింది. ఇక గుజరాత్ పై గెలుపుతో, పది పాయింట్లతోనే ముంబై ఉన్నా, ఆర్సీబీపై గెలుస్తేనే నేరుగా ఫైనల్లోకి అడుగుపెడుతుంది. అయితే ఢిల్లీ కంటే నెట్ రన్ రేట్ విషయంలో ముంబై వెనుకబడి ఉండటంతో సొంతగడ్డ ముంబై లో ఆర్సీబీ తో జరిగే చివరి లీగ్ మ్యాచ్ లో ముంబై గెలవడం తప్పనిసరి. ఆ మ్యాచ్ లో ఓడిపోతే మాత్రం ఢిల్లీ నేరుగా ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. ఐపీఎల్లో మాదిరిగా ఇందులో క్వాలిఫయర్ -1, క్వాలిఫయర్-2 మ్యాచ్ లు ఉండవు. లీగ్ దశలో టాప్ లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. రెండు, మూడు స్థానాలు సాధించిన జట్లు.. ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధిస్తాయి.. ఆ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో లీగ్ టాపర్ తో టైటిల్ కోసం పోరాడుతుంది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబై టాప్-2లో ఉండగా, మంగళవారం మ్యాచ్ ఎంఐకి కీలకంగా మారింది. ఇక డిఫెండింగ్ చాంపియన్ ఆర్సీబీ, యూపీ వారియర్జ్ చెత్త ఆటతీరుతో ఇప్పటికే టోర్నీ నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించాయి. ముంబైలో సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై ముంబై ఉత్కంఠభరిత విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 179 పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 54, 9 ఫోర్లు) తో సత్తా చాటింది. ఆమెతోపాటు వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కీవర్ బ్రంట్ (38), హేలీ మథ్యూస్, అమన్ జ్యోత్ కౌర్ చెరో 27 పరుగులతో సత్తా చాటారు. బౌలర్లలో తనూజ కన్వర్, కశ్వీ గౌతం, ప్రియా మిశ్రా, కెప్టెన్ యాష్లీ గార్డెనర్ కు తలో వికెట్ దక్కింది. అనంతరం ఛేదనలో గుజరాత్ సరిగ్గా 20 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటై, 8 పరుగులతో విజయం సాధించింది. భారత ఫుల్ మలి విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 61, 8 ఫోర్లు, 4 సిక్సర్లు)తో జట్టు విజయానికి ప్రయత్నించి, విఫలమైంది. ఓపెనర్ హర్లీన్ డియోల్ (24), ఫోబ్ లిచ్ ఫీల్డ్ (22)లకు శుభారంభాలు దక్కినా సద్వినియోగం చేసుకోలేకపోయారు. బౌలర్లలో హేలీ మథ్యూస్, అమెలియా కెర్ కు మూడు వికెట్లు దక్కాయి. షబ్నిమ్ ఇస్మాయిల్ కి రెండు, సంస్కృతి గుప్తాకు ఒక వికెట్ దక్కింది. ఒకవేళ ఈ మ్యాచ్ లో గుజరాత్ గెలిచి ఉంటే, ఢిల్లీతో ఫైనల్ పోరుకి సిద్ధమయ్యేది, కానీ ఓటమితో ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధించింది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609